بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

బదర్
తెలుగు వార పత్రిక
The Weekly BADAR Qadian Telugu

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్
ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి 4
సంచిక 03
వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

17 జనవరి 2019, 10 జమాది ఉల్ అవ్వల్ 1440, హి.ఖ, 17 సులహ్ 1398, హి.శ.


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

لِلَّذِیۡنَ اتَّقَوۡا عِنۡدَ رَبِّہِمۡ جَنّٰتٌ تَجۡرِیۡ
مِنۡ تَحۡتِہَا الۡاَنۡہٰرُ خٰلِدِیۡنَ فِیۡہَا وَاَزۡوَاجٌ
مُّطَہَّرَۃٌ وَّرِضۡوَانٌ مِّنَ اللّٰہِ

అల్లాహ్ పట్ల భక్తి ఉన్న విశ్వాసులకు వారి ప్రభువు వద్ద ఆరామములున్నవి. వాటిని కల కల లాడించు కాలువలున్నవి. వారు అందులో సదా ఉందురు, పునీతులైన జతలున్నవి.
(ఆలే ఇమ్రాన్ :16)

సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా సూచించిరి: కిస్తియే నూహ్‌లో పేర్కొనబడిన మా ఉపదేశములను అహ్మదీయులందరు పఠించవలెను. ఒక విధముగా పూర్తి కిస్తియే నూహ్ రచననే పఠించుటకు ప్రయత్నించినచో ఉత్తమం.

**మసీహ్ మరణించాడని, శ్రీనగర్‌లోని ఖానియార్ వీధిలో వారి సమాధి గలదనేదే సత్యం.**

**గుర్తుంచుకోవలసిన మరొక విషయమేమనగా ఇకపై ఈసా ఎన్నడు అవతరించడు. ఎందుకనగా అతడు ఫలమ్మ తవఫైతని అని ప్రళయదినమున స్వీకరించు ఈ సూక్తిలోనే తాను మరల ప్రపంచములో అవతరించనని ఎంతో స్పష్టముగా అంగీకరించినట్లు తెలుస్తుంది.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

అజ్ఞాన, దుష్ట స్వభావం గల ప్రతి ఒక్కరు ఆధారాలతో నిరూపించలేక పోయినప్పుడు ఖడ్గము లేదా తుపాకిని చేత బట్టుటకు ప్రయత్నించెదరు. ఇతర మార్గాలతో కాకుండా కేవలం ఖడ్గముతో వ్యాపించు నట్టి ధర్మము దైవం నుండి కాదని నేను మీకు పదే పదే తెల్పుచున్నాను. ఒకవేళ ఇలాంటి జిహాద్ విడకుండా, కేవలం ఆగ్రహానికి గురై సత్యప్రియులకు దజ్జాల్, ముల్‌హిద్ అని నామకరణం చేస్తున్నచో మేము మా ఉపన్యాసంను **ఖుల్ యా అయ్యుఅల్ కాఫిరూన్, లా అబుదు మా తఅబుదూన్** అనే రెండు పదాలతో ముగిస్తాము. అంతర్గత కలహాలు, విభేదాలు గల ఈ కాలంలో మీ నామ మాత్రపు మసీహ్ మరిము మహ్ది ఎవరెవరిని ఖడ్గముతో సంహరించును. సున్నీల దృష్టిలో షియాలు ఖడ్గముతో సంహరించుటకు అర్హులు కారా?, షియాల దృష్టిలో సున్నీలు ఖడ్గముతో సంహరించుటకు, వినాశం చేయుటకు అర్హులు కారా?. ఇలా మీలో గల మీ వర్గీయులే మీ సిద్ధాంతాల ప్రకారం శిక్షించుటకు అర్హులైనచో మీరు ఎవరెవరితో జిహాద్ చేయుదురు?. కాని దేవునికి ఖడ్గపు అవసరం లేదనే విషయాన్ని నిశ్చయముగా గుర్తుంచుకొండి. అతడు తన ధర్మమును ఆకాశ సంకేతాల ద్వారా భూమండలంపై వ్యాపింపజేయును. అతనినెవరు అడ్డుకోలేరు. గుర్తుంచుకోవలసిన మరొక విషయమేమనగా ఇకపై ఈసా ఎన్నడు అవతరించడు. ఎందుకనగా అతడు **ఫలమ్మ తవఫైతని** అని ప్రళయదినమున స్వీకరించు ఈ సూక్తిలోనే తాను మరల ప్రపంచములో అవతరించనని ఎంతో స్పష్టముగా అంగీకరించినట్లు తెలుస్తుంది. అందుకే ప్రళయదినమున క్రైస్తవులు ఎలా మార్గభ్రష్టులైనారో నాకు తెలియదని సమాధానమిచ్చును. ఒకవేళ వారు మరల ప్రపంచములో అవతరించినచో క్రైస్తవులు ఎలా మార్గభ్రష్టులైనారో నాకు తెలియదని ఎందుకు సమాధానమిత్తురు?. కావున తాను మరల ప్రపంచమునకు వెళ్ళలేదని వారు ఎంతో స్పష్టముగా ఈ సూక్తి ద్వారా సమాధానమిత్తురు. ఒకవేళ వారు మరల ప్రపంచములో అవతరించి నలుబది సంవత్సరాల వరకు జీవించి, ఆ తరువాత క్రైస్తవుల స్థితిగతుల గురించి నాకేం తెలియదని దేవుని ముందు వారు అబద్ధం ఎందుకు చెప్పుదురు?. వాస్తవానికి వారు దేవునితో నేను మరల ప్రపంచమునకు వెళ్ళినప్పుడు అక్కడ 40 కోట్ల మంది క్రైస్తవులను కలిసాను, వారి గురించి పూర్తిగా తెలుసుకున్నాను, వారు మార్గభ్రష్టులైన విషయంను గ్రహించాను, అందుకే వారందరిని ముసల్మానులుగా మార్చివేసి, శిలువలను విరగొట్టి, నేను నీ బహుమతికి అర్హుడినైనాని చెప్పాలి కాని, నాకేం తెలియదని ఎందుకు అబద్ధమాడెదరు?. మొత్తానికి తాను మరల ఈ ప్రపంచములో అవతరించనని స్వయముగా ఈసా(అ)నే ఎంతో స్పష్టముగా ఈ సూక్తి ద్వారా తెలియజేసాడు. మసీహ్ మరణించాడని, శ్రీనగర్‌లోని ఖానియార్ వీధిలో వారి సమాధి గలదనేదే సత్యం. + ఇకపై స్వయముగా దేవుడే అవతరించును, నిజాయితితో పోరాడువారితో అతడే స్వయముగా పోరాడును. దేవుడు పోరాడడం ఆశ్చర్యకరమైన విషయమేమి కాదు. ఎందుకనగా అతడు సంకేతాల రూపంలో పోరాడును. కాని మానవుడు పోరాటం నిశ్చయముగా అభ్యంతర కరమైనదే. ఎందుకనగా అతడు దౌర్జన్యంగా పోరాడును.

కేరియర్ డిలాసేరా అను ఒక ఇటలీ ప్రముఖ వార్త పత్రిక ఒక విచిత్రమైన కథనాన్ని ప్రచురించింది.

"13 జులై 1879న యురోషలంలో తన జీవితంలో ఒక దైవజనుడిగా పేరుగాంచిన మస్మి కోర్మోరా అను ఒక వృద్ధ సన్యాసికి కొన్ని అస్థిపాస్థులున్నట్లు వెలుగులోకి వచ్చింది. అక్కడి గవర్నర్ వారి బంధువులను ఆరా తీసి వారికి అతని రెండు లక్షల ఫ్రాంక్‌లను (ఒక లక్ష, 28వేల, 750 రూపాయలను)అప్పగించెను. అవి ఆ సన్యాసి చాలా కాలం నుండి సాధన చేసిన ఒక గుహ నుండి లభ్యమైనవి. రూపాయలతో పాటు కొన్ని దస్తావేజులు కూడ వారి బంధువులకు అప్పగించడం జరిగింది. కాని వాటిని వారు చదువలేకపోయారు. కొంత మంది ఇబ్రాని పండితులకు ఆ దస్తవేజులను చూచు భాగ్యం లభించింది. వారు ఆ పురాతనమైన ఇబ్రాని భాషలో గల దస్తావేజులను చూడగానే ఆశ్చర్యానికి లోనయ్యారు. వాటిని చదవగా అందులో ఈ విధముగా గలదు.

"మరియమ్మ కుమారుడైన ఏసు సేవకుడు, పిత్రస్ మాహిగీర్ ప్రజలలో దేవుని పేరున, అతని ఇష్టానికి అనుగుణంగా ప్రసంగిస్తున్నాడు" మరియు ఆ లేఖ ఈ విధముగా ముగిసింది.

"పిత్రస్ మాహి గీర్ అనబడే నేను యేసు పేరున, మరియు నా 90 సంవత్సరాల జీవితంలో అమితాభిమానంతో ఈ పదాలను మన నాయకుడు, మిత్రుడైన మరియమ్మ కుమారుడు యేసు మరణించిన 300ల సంవత్సరాల తరువాత దేవుని పవిత్రమైన గృహమునకు సమీపంలో ఉన్నటువంటి బూలేరు గృహములో వ్రాయవలెనని తీర్మాణించడమైనది. "

ఆ పండితులు ఈ లేఖ పిత్రస్ కాలం నుండి కొనసాగుతు వస్తుందని నిర్ధారించారు. లండన్ బైబిల్ సొసైటి వారు కూడ ఇదే అభిప్రాయంను వ్యక్తపర్చారు. వారి బంధువులను క్షుణ్ణముగా పరీక్షించిన పిదప బైబిల్ సొసైటి వారు నాలుగు లక్షల లేరాలకు (రెండు లక్షల ముప్పైఐదు వేల ఐదువందల రూపాయలకు) ఆ లేఖను దాని యజమానుల నుండి కొనుగోలు చేయాలని నిశ్చయించుకున్నారు.

మరియమ్మ కుమారుడైన ఏసు దుఆ, వారివురికి శాంతి చేకూరుగాకా!, అతడిట్లనెను: " ఓ దేవుడా! నేను దేనినైతే చెడు అని భావించెదనో దానిపై ఆధిక్యత సాధించు సామర్థ్యం నాకు లేదు. నాలో కల్గిన సత్కార్యపు ఆలోచనను కూడ నేను ఆచరించలేక పోతున్నాను. కాని ఇతర ప్రజలు వారనుకున్నది సాధించుకుంటున్నారు. నేను సాధించుకోలేకపోతున్నాను. నా కర్తవ్యంతోనే నా కీర్తి ప్రతిష్టలు ముడిపడి యున్నవి. నాకన్న క్రింది స్థాయిలో మరెవరు లేరు. కనుక అత్యున్నత శిఖరాన్ని అధీష్టించిన ఓ దేవా! నా పాపాలను క్షమించు, నా శత్రువులకు నాపై నిందారోపణ చేయు అవకాశంను కల్పించకుము, నా మిత్రుల దృష్టిలో నన్ను అల్పుడిని చేయకు, నా నిష్టాపరత నన్ను కష్టాలకు గురి చేయకుండునట్లు చూడుము, ఈ ప్రపంచమే నాకు అమితానంధమును నిచ్చునదిగా, లేదా ముఖ్య సాధనమైనట్లుగా చేయకుము, నాపై కనికరం చూపని వ్యక్తిని నా అధికారున్ని చేయకుము, అపార దయామయుడవైన ఓ దేవా! నీ కరుణతో నన్ను కరుణించుము, నీ దయానుగ్రపు ఆవశ్యత గలవాడే ఇతరులపై దయ చూపును.(75-77).

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

నేడు నేను ప్రస్తావించనున్న అనుచరులలో మొదటి అనుచరులు హ్రజత్ సాబిత్ బిన్ అబ్దుల్లాహ్ అన్సారి గారు, వీరు బనూ మాలిక్ బిన్ నజ్జార్ తెగకు చెందినవారు. బదర్, ఉహద్, యమామ యుద్ధములలో కూడ పాల్గొనిరి కాని యమామ యుద్ధములో అమరులైరి. మరి కొందరి దృష్టిలో వీరు బ ఇరే మౌవూన ఘటణ సందర్భములో అమరులైనారు.

మరొక అనుచరులు హ్రజత్ ఖైస్ బిన్ అబీ సా'సఆ అన్సారి గారు, హ్రజత్ ఖైస్ (రజి) తండ్రి పేరు అమ్రూ బిన్ జైద్, కాని వారు అబూ సా'సఆ పేరుతో ప్రాచుర్యం పొందిరి. హ్రజత్ ఖైస్ తల్లి గారి పేరు షైబ బిన్త్ ఆసిమ్, హ్రజత్ ఖైస్ 70 మంది అన్సార్‌తో కలిసి బైఅత్ ఉఖ్బాలో పాల్గొనిరి. అదే విధముగా బదర్, ఉహద్ యుద్ధాలలో పాల్గొను సత్కారము వీరికి లభించినది.

అదే విధంగా బదర్ యుద్ధము రోజున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సాఖ సారథ్యమును కూడ వీరికి అప్పగించిరి. సైన్యము వెనుక నడుచుచు సైన్యమునకు రక్షణగా యుండు బృందమును సాఖ అంటారు. ఒకసారి వారు ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇట్లు వేడుకొనిరి. ఓ దైవ ప్రవక్తా! నేను ఎంత కాలములో పవిత్ర ఖుర్ఆన్‌ను పూర్తిగా పఠించవచ్చును. 15 రాత్రులలో అని వారు సల్లల్లాహు అలైహి వసల్లం బదులిచ్చిరి. నేనింతకంటే ఎక్కువ శక్తిని కలిగివున్నానని హ్రజత్ ఖైస్ వేడుకొనిరి. అందుకు ఒక శుక్రవారము నుండి మరో శుక్రవారము వరకు పూర్తి చేయమని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బదులిచ్చిరి. నేనింతకంటే ఎక్కువ శక్తిని కలిగివున్నానని మరల విన్నవించుకొనిరి. అయినను వారు అలాగే చాలా కాలము వరకు పవిత్ర ఖుర్ఆన్‌ను పఠించిరి. వారు వృద్ధాప్యమునకు చేరినప్పుడు తమ కనులకు పట్టి కట్టుకోసాగిరి. అప్పుడు వారు 15 రాత్రులలో పూర్తి చేయడం మొదలు పెట్టిరి. అప్పుడు వారు నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతిని నేను స్వీకరించియున్నచో ఎంతో బాగుండునో అని వారు బాధ పడ్డారు.

బదర్ యుద్ధము రోజున వీరు (రజి) ముస్లిముల తరపున వలీద్ బిన్ అత్బతో తలపడిరి. ఈ సంఘటన గురించి పవిత్ర ఖుర్ఆన్‌లో ఒక సూక్తి అవతరించినదని హదీసులలో కథనము గలదు. హ్రజత్ అలీ ఇట్లు ఉల్లేఖించిరి. هٰذٰنِ خَصْمٰنِ اخْتَصَمُوْا فِىْ رَبِّهِمْ (అల్ హజ్ : 20) అను సూక్తి వీరినే గూర్చియే అనగా బదర్ యుద్ధము సందర్భమున తలపడిన హ్రజత్ హంజ బిన్ అబ్దుల్ ముత్తలిబ్, హ్రజత్ అలీ బిన్ అబీ తాలిబ్, హ్రజత్ ఉబైదహ్ బిన్ హారిస్ మరియు అత్బ బిన్ రబీఅ, షైబ బిన్ రబీఅ, వలీద్ బిన్ అత్బ గురించి అవతరించినది.

అనగా ముహమ్మద్‌ను మీకు అప్పగించుచున్నామనేది అసత్యము. వారి చుట్టు ప్రక్కల నుండి మేము ఓటమికి గురి చేయబడి, మా భార్యా పిల్లలను విస్మరించు స్థితి ఏర్పడినప్పుడే ఇది సాధ్యమగును. (అనగా మేము ప్రాణాలతో వున్నంత కాలము ముహమ్మద్ సల్లంనకు ఎవరు హాని కలగించలేరు). ఇవి వారి మనోభావాలు . హ్రజత్ ఉబైదహ్ బిన్ హారిస్ 63 సం॥ల వయసులో అమరులైరి.

నేను ఇండోనేషియాలో సుదీర్ఘ కాలము వరకు సేవలందించిన జీవిత సమర్పితులైన ముబల్లిఘ్ సిల్సిలహ్ గురించి ప్రస్తావించదలచితిని. వీరు 19 నవంబర్ 2018వ తేదీన మృతి చెందిరి. اناللہواناالیہراجعون۔ వీరి పేరు సుయూతి అజీజ్ అహ్మద్. సుయూతి గారు గుండె నొప్పితో బాధ పడేవారు, చికిత్స కోసం వారిని రబ్వా పంపించడం జరిగింది. తాహిర్ హార్ట్ ఇన్స్టుట్యూట్‌లో గుండెకు చెందిన ఒక పెద్ద ఆపరేషన్ చేయడం జరిగింది. అయినా కూడ వారు ఆరోగ్యవంతులు కాలేకపోయారు, చివరికి నవంబర్ 19వ తేదిన వారు మృతి చెందిరి. వారి కుటుంబ సభ్యులలో వారి సతీమణి, ఇద్దరు కుమారులు, కుమార్తెలు, పది మంది మనుమలు, మనుమరాళ్ళున్నారు. వీరిలో ఆరుగురు వఖ్ఫెనౌలో కూడ చేరినారు.

సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హ్రజత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 30 నవంబర్ 2018 ( 30 నబువ్వత్ 1397 హి.ష) తేదీన బైతుల్ ఫుతుహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

నేడు నేను ప్రస్తావించనున్న అనుచరులలో మొదటి అనుచరులు హ్రజత్ సాబిత్ బిన్ అబ్దుల్లాహ్ అన్సారి గారు, వీరు బనూ మాలిక్ బిన్ నజ్జార్ తెగకు చెందినవారు. బదర్, ఉహద్, యమామ యుద్ధములలో కూడ పాల్గొనిరి కాని యమామ యుద్ధములో అమరులైరి. మరి కొందరి దృష్టిలో వీరు బ ఇరే మౌవూన ఘటణ సందర్భములో అమరులైనారు. (అల్ ఇస్తియాబ్ సంపుటి1, పుట 198, ప్రచురణ దారుల్ జీల్ బెహ్రూత్ 1992).

మరొక అనుచరులు హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ అర్ఫగారు, వీరు హ్రజత్ జాఫర్ బిన్ అబి తాలిబ్ వెంట ఎబిసీనియా వైపు ప్రస్థానము చేసిరి. హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ (రజి) ఉల్లేఖనం ప్రకారం ఒక కథనము ఈ విధముగా కూడ గలదు. వారిట్లు తెల్పిరి. రసూలుల్లాహ్ సల్లలాహు అలైహి వసల్లం ఎబిసీనియా వైపు ప్రస్థానము చేయుటకు మమ్ము పంపిరి, ఆ సమయంలో మేము 80 మంది గలము. (మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 2, పుట 201, హదీస్ 4400, ఉల్లేఖుడు అబ్దుల్లాహ్ బిన్ మసూద్(రజి), ప్రచురణ ఆలముల్ కుతుబ్ బెహ్రూత్1998). హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ అర్ఫగారు బదర్ యుద్ధములో పాల్గొనిరి. (అల్ ఇస్తియాబ్ సంపుటి3, పుట 949, అబ్దుల్లాహ్ బిన్ అర్ఫ, ప్రచురణ దారుల్ జీల్ బెహ్రూత్ 1992).

మరొక అనుచరులు హ్రజత్ ఉత్బ బిన్ అబ్దుల్లాహ్ గారు, వీరి తల్లిగారి పేరు బుస్రా బిన్త్ జైద్, వీరు బైఅత్ ఉఖ్బా, బదర్ యుద్ధములో పాల్గొనిరి. (అల్ ఇస్తియాబ్ సంపుటి3, పుట 1026, ఉత్బ బిన్ అబ్దుల్లాహ్ ప్రచురణ దారుల్ జీల్ బెహ్రూత్ 1992). (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 430, ఉత్బా బిన్ అబ్దుల్లాహ్ (రజి), ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియ బెహ్రూత్1990).

మరొక అనుచరులు హ్రజత్ ఖైస్ బిన్ అబీ సా'సఆ అన్సారి గారు, హ్రజత్ ఖైస్ (రజి) తండ్రి పేరు అమ్రూ బిన్ జైద్, కాని వారు అబూ సా'సఆ పేరుతో ప్రాచుర్యం పొందిరి. హ్రజత్ ఖైస్ తల్లి గారి పేరు షైబ బిన్త్ ఆసిమ్, హ్రజత్ ఖైస్ 70 మంది అన్సార్‌తో కలిసి బైఅత్ ఉఖ్బాలో పాల్గొనిరి. అదే విధముగా బదర్, ఉహద్ యుద్ధాలలో పాల్గొను సత్కారము వీరికి లభించినది. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 392, హ్రజత్ ఖైస్ బిన్ సా'సఆ(రజి), ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియ బెహ్రూత్1990).

బదర్ యుద్ధము కొరకు బయలు దేరగా నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తమ సైన్యముతో మదీనా బయట బుయూతుస్సుఖ్యా ప్రాంతములో విడిది చేసిరి. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి ప్రయాణించే అభిలాషతో వచ్చిన చిన్న వయస్కులైన బాలలను ఇక్కడి నుండి తిరిగి పంపివేసిరి. ఆ తరువాత స్సుఖ్యా చెలిమ నుండి నీటిని తీసుకరావలెనని ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను ఆదేశించిరి. హుజూర్(స) ఆ నీటిని త్రాగిన తరువాత స్సుఖ్యా వారి గృహాల వద్ద నమాజ్ సల్పిరి. సుఖ్యా నుండి బయలు దేరే సమయమున ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ముస్లిములను లెక్కించాలని హ్రజత్ ఖైస్ బిన్ అబీ సా'సఆను ఆదేశించిరి.

అప్పటికే వారు నీటి చెలిమ సంరక్షణ బాధ్యతలు చేపట్టుచుండిరి. ఆదేశానుసారం హజ్రత్ ఖైస్ ముసల్మానులను లెక్కించి 313 మంది అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలిపిరి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇది విని ఆనందించి తాలూత్ సహచరుల సంఖ్య కూడ ఇంతే నని అనిరి. సుఖ్యాను గూర్చి ఈ విధముగా ఒక నోట్ వ్రాయడింది. ఈ ప్రాంతము మస్జిద్ నబ్వీ నుండి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో గలదు. ఆ ప్రాంతపు పూర్తి పేరు హుసైకా. ఈ విషయమును గూర్చి హజ్రత్ ఖల్లాద్ (రజి) ఈ విధముగా తెల్పిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హుసైకా పేరును తొలిగించి సుఖ్యా అని నామకరణం చేసిరి. కావున నేను ఆ సుఖ్యా ప్రాంతమును కొనుగోలు చేయాలని భావించాను. కాని నాకన్న ముందే హజ్రత్ సఅద్ బిన్ అబి వకాస్ రెండు ఒంటెలకు బదులుగా ఆ ప్రాంతాన్ని కొనుగోలు చేసినారు. మరి కొందరు దానిని ఏడు ఔక్యాలకు అనగా రెండు వందల ఎనభై దిర్హంలకు కొనుగోలు చేసినట్లు చెప్పుకొచ్చారు. ఈ విషయమై ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద చర్చించినప్పుడు దాని కొనుగోలు ఎంతో ప్రయోజనం చేకూర్చునని తెల్పినారు. (సీరతున్నబ్వియా అలా జుఅల్ ఖుర్ఆన్ వ సున్నత్ రచయిత ముహమ్మద్ బిన్ ముహమ్మద్ బిన్ స్వేలియం సంపుటి 2, పుట 124, ప్రచురణ మక్తబతు షామిలతు)(సబీలుల్ హుదా వర్రిషాద్ సంపుటి 4, పుట 23-25, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1993) (యౌముల్ ఫుర్ఖాన్ ఇస్రార్ ఘజ్వయే బదర్, సేకరణ అద్దుక్తూర్ ముస్తఫా హసనుల్ బద్వి, పుట 124, ప్రచురణ దారుల్ మిన్హాజ్ బెహ్రూత్ 2015)(ఇమ్తఅల్ అస్మాఅ సంపుటి8, పుట 341, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1999), (కితాబుల్ మఘాజి, లిల్ వఖ్ది, సంపుటి1, పుట 37-38, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2013).

అదే విధంగా బదర్ యుద్ధము రోజున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సాఖ సారథ్యమును కూడ వీరికి అప్పగించిరి. సైన్యము వెనుక నడుచుచు సైన్యమునకు రక్షణగా యుండు బృందమును సాఖ అంటారు. ఒకసారి వారు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇట్లు వేడుకొనిరి. ఓ దైవ ప్రవక్తా! నేను ఎంత కాలములో పవిత్ర ఖుర్ఆన్‌ను పూర్తిగా పఠించవచ్చును. 15 రాత్రులలో అని వారు సల్లల్లాహు అలైహి వసల్లం బదులిచ్చిరి. నేనింతకంటే ఎక్కువ శక్తిని కలిగివున్నానని హజ్రత్ ఖైస్ వేడుకొనిరి. అందుకు ఒక శుక్రవారము నుండి మరో శుక్రవారము వరకు పూర్తి చేయమని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బదులిచ్చిరి. నేనింతకంటే ఎక్కువ శక్తిని కలిగివున్నానని మరల విన్నవించుకొనిరి. అయినను వారు అలాగే చాలా కాలము వరకు పవిత్ర ఖుర్ఆన్‌ను పఠించిరి. వారు వృద్ధాప్యమునకు చేరినప్పుడు తమ కనులకు పట్టి కట్టుకోసాగిరి. అప్పుడు వారు 15 రాత్రులలో పూర్తి చేయడం మొదలు పెట్టిరి. అప్పుడు వారు నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతిని నేను స్వీకరించియున్నచో ఎంతో బాగుండునో అని వారు బాధ పడ్డారు. (అసదుల్ ఘాబా సంపుటి 4, పుట 408, ఖైస్ బిన్ అబి సా' సఅ(రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003) ( తాజుల్ ఉరూస్, జేరే మాద సాఖ్).

హజ్రత్ ఖైస్‌కు ఇక్పాకి మరియు ఉమ్మే హారిస్ అనే ఇద్దరు పిల్లలు గలరు. వారివురికి తల్లి అమామ బిన్త్ మఆజ్. హజ్రత్ ఖైస్ వారసత్వం ముందుకు సాగలేదు. హజ్రత్ ఖైస్(రజి)కు ముగ్గురు సోదరులు గలరు, వారందరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుగ్రహముపు భాగ్యమును పొందినారు కాని బదర్ యుద్ధములో మాత్రము పాల్గొనలేదు. వారిలో ఒకరైన హజ్రత్ హారిస్ (రజి) యమామ యుద్ధములో వీరమరణం పొందగా, హజ్రత్ అబూ కల్లాబ్ (రజి), హజ్రత్ జాబిర్ బిన్ అబి సా'సఅ(రజి) మౌతా యుద్ధంలో వీరమరణం పొందినారు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 392, ఖైస్ బిన్ అబి సా'సఅ(రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియ బెహ్రూత్ 1990).

హజ్రత్ ఉబైదహ్ బిన్ హారిస్ అను మరొక అనుచరులు గలరు. హజ్రత్ ఉబైదహ్ బిన్ హారిస్ బనూ ముత్తలిబ్ వంశమునకు చెందినవారైనందున వీరు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు సమీప బంధువు లగుదరు. (సేకరణ: సీరత్ ఖాతమున్నబియ్యీన్ రచయిత హజ్రత్ బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి) పుట 123-124) వీరు బనూ ముత్తలిబ్ వర్గానికి చెందినవారు, అబూ హారిస్ అని వీరికొక బిరుదు కూడ గలదు, మరి కొందరు వీరికి అబూ ముఆవియా అనే బిరుదు గలదని తెల్పుకొచ్చారు. వీరి తల్లి గారి సునైల బిన్త్ ఖుజాఇ. వయస్సు దృష్ట్యా హజ్రత్ ఉబైదహ్ ఆం హజ్రత్ సల్లల్లాహ్ అలైహి వసల్లం కన్న పది సంవత్సరాలు పెద్దవారు. వీరు ఆరంభములోనే విశ్వసించిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దారెఅర్ఖమ్‌నకు మారక ముందే వీరు విశ్వాసము ప్రకటించిరి. హజ్రత్ అబూ ఉబైదహ్, హజ్రత్ అబూ సల్మా బిన్ అబ్దుల్లాహ్ అసది, హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అర్ఖమ్ మఖ్జుమి మరియు హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్ఊన్ ఒకేసారి విశ్వసించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దృష్టిలో హజ్రత్ ఉబైదహ్‌కు ఒక ప్రత్యేక గౌరవం, స్థానం ఉండేది. హజ్రత్ ఉబైదహ్ బిన్ హారిస్ ప్రారంభములోనే ఇస్లాంను స్వీకరించిరి, పైగా వీరు బనూ అబ్దుల్ మున్నాఫ్ నాయకులలో ఒకరు. (అసదుల్ ఘాబా సంపుటి5, పుట 547, ఉబైదహ్ బిన్ హారిస్(రజి), ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003) (అల్ అసాబా ఫిత్తమీజి స్వహాబా, సంపుటి4, పుట 353, ఉబైదహ్ బిన్ హారిస్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1995).

హజ్రత్ ఉబైదహ్ బిన్ హారిస్ తమ ఇద్దరి సోదరులు హజ్రత్ తుఫైల్ బిన్ హారిస్, హజ్రత్ హుసైన్ బిన్ హారిస్‌తో కలిసి మదీనా వైపు ప్రస్థానము చేసిరి. హజ్రత్ మిస్తహ్ బిన్ ఉసాస కూడ వారితో కలసి మదీనా వైపు ప్రస్థానము చేసిరి. నాజిఅ అనే లోయలో కలుసుకోవాలని వీరు బయలు దేరుటకు ముందే నిశ్చయించుకొనిరి. కాని హజ్రత్ మిస్తహ్ బిన్ ఉసాసను పాము కాటు వేసినందున నిర్ణయిత సమయానికి చేరుకోలేక పోయిరి. వీరికి పాము కాటు వేసిన విషయం మరుసటి రోజున తెలిసినందున ఆ ముగ్గురు తిరిగి వచ్చి హజ్రత్ మిస్తహ్ బిన్ ఉసాసను తమతో పాటు మదీనాకు తీసుకవెళ్ళిరి. మదీనాలో వీరు అబ్దుర్మాన్ బిన్ సల్మా ఇంట్లో బస చేశారు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 37, ఉబైదహ్ బిన్ హారిస్ (రజి), ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

హజ్రత్ ఉబైదహ్ బిన్ హారిస్‌నకు హజ్రత్ ఉమైర్ బిన్ హమ్మామ్‌ను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సోదరులుగా చేసిరి. హజ్రత్ ఉబైదహ్ బిన్ హారిస్ మరియు హజ్రత్ ఉమైర్ బిన్ హమ్మామ్ వీరిద్దరు బదర్ యుద్ధములో అమరులైరి. (అల్ ఇస్తియాబ్ సంపుటి , పుట 1214, ఉమైర్ బిన్ హమామ్ (రజి), ప్రచురణ దారుల్ జీల్ 1992).

వీరి ఇద్దరు సోదరులు హజ్రత్ తుఫైల్ బిన్ హారిస్ మరియు హజ్రత్ హుసైన్ బిన్ హారిస్ వీరితోపాటు బదర్ యుద్ధంలో పాల్గొన్నారు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 38-39, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు చేరుకున్న తరువాత అవిశ్వాసుల దుష్టత్వాల నుండి ముసల్మానులను కాపాడుటకు కొన్ని ప్రణాళికలు రూపొందించారు. ఇవి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం రాజకీయ నాయకత్వానికి, యుద్ధ పరిస్థితులను ఎదుర్కొనుటకు గల దూరదృష్టికి ఒక గట్టి నిదర్శనం. ఈ విషయాన్ని తెలియజేస్తూ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి) సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో ఈ విధముగా పేర్కొన్నారు. " చరిత్ర తెల్పునదేమనగా, ఉబైదహ్ బిన్ హారిస్ నాయకత్వంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మొదటి సైన్యాన్ని పంపినప్పుడు అక్రమా బిన్ అబూజహల్ సైన్యం వారికి ఎదురుపడింది. ఆ సమయంలో ఖురైష్‌ల సైన్యపు నీడలో ముసల్మానులను కలుసుకొనుటకు వచ్చిన మక్కాలో గల ఇద్దరు బలహీన ముసల్మానులు ముసల్మానులను చేరుకొనిరి. ఈ కథనము ఈ విధముగా గలదు, "ఈ ప్రయత్నంలో ముసల్మానుల సైన్యం ఖురైష్‌ల సైన్యానికి ఎదురుపడినప్పుడు బనూ జొహ్ర, బనూ నౌఫిల్ వర్గీయులకు చెందిన మిఖ్దాద్ బిన్ ఉమర్ మరియు ఉత్బా బిన్ ఘజ్వాన్ అను ఇరువురు ముసల్మానులు ఖురైష్‌ల సైన్యం నుండి పరుగెత్తుకుంటూ వచ్చి ముసల్మానులలో కలిసిరి. వాస్తవానికి వీరివురు ముసల్మానులే. కేవలం ఖురైష్‌ల సహాయంతో ముసల్మానులను కలుసుకొనుటకు ఈ విధముగా వ్యవహరించిరి. " కావున ఇక్కడ తెలియునదేమనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా బృంధాలను పంపడంలో గల ఒక ఆంతర్యం బలహీన ముసల్మానులు అవిశ్వాసుల దౌర్జన్యాల నుండి విముక్తి పొంది ముసల్మానులలో చేరిపోవుటకు ఒక అవకాశం లభించవలెను అని తేలిపోయింది. " ( సీరత్ ఖాతమున్నబియ్యీన్

రచయిత హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ, పుట 324).

ప్రస్థానము చేసిన 8 నెలల తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం 60 లేదా 80 మంది సైనికులతో హజ్రత్ ఉబైదహ్ బిన్ హారిస్‌ను పంపిరి. హజ్రత్ ఉబైదహ్ బిన్ హారిస్ కొరకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక తెల్లటి పతాకము సిద్ధము చేసిరి. దానిని హజ్రత్ ముసత్తహ్ బిన్ అసాస పట్టుకొనిరి. ఖురైషీయుల ఒక వ్యాపార బృందమును మార్గమధ్యలో నిలువరించాలనే ఉద్దేశంతో ఈ సైన్యము పంపబడెను. ఖురైషీయుల బృందమునకు అబూసుఫ్యాన్ సైన్యాధిపతిగా వ్యవహరించెను. కొందరి దృష్టిలో అక్రమా బిన్ అబూ జహల్ కాగా మరి కొందరి దృష్టిలో మిక్రజ్ బిన్ హఫ్స్ అని భావించిరి. వారి సైన్యంలో 200 మంది యుండిరి. వ్యాపార సంపదను వారు తీసుకవెళ్ళుచుండిరి. అనుచరుల ఈ బృందము రాబిఖ్ అనే లోయ ప్రాంతములో వారి బృందమునకు తారసపడెను. ఆ ప్రాంతాన్ని వద్దాన్ అని కూడ పిలుస్తారు. రెండు పక్షములు పరస్పరం బాణములతో మాత్రమే తలపడిరి. యుద్ధము కొరకు ముఖాముఖి నిలబడలే పరిస్థితి తలెత్తలేదు. ముస్లిముల తరపున మొట్టమొదటి బాణము హజ్రత్ సాద్ బిన్ అబి వఖ్ఖాస్ విసిరి. ఇస్లాం తరపున విసిరిన మొదటి బాణమిది. ఈ విషయమును గూర్చి ఇలా వ్రాసిరి. హజ్రత్ మిఖ్దాద్ బిన్ అస్వద్ మరియు హజ్రత్ ఉయైయిన బిన్ ఘజ్వాన్ ( ఇబ్నే హష్షామ్‌లో మరియు తిబ్రిచరిత్ర పుటలలో ఉత్బా బిన్ ఘజ్వాన్ అని కూడ గలదు) అవిశ్వాసుల సైన్యంనుండి వచ్చి ముసల్మానులతో కలిసిరి. ఎందుకనగా వారు ముందుగానే ఇస్లాంను స్వీకరించిరి. అందుకే వారు ముసల్మానులతో ఉండాలని నిశ్చయించుకొనిరి. హజ్రత్ ఉబైదహ్ బిన్ హారిస్ సారథ్యములో వెలువడిన ఈ సైన్యము ఇస్లాం తరపున రెండవది. బాణాలతో పోరాడుకున్న తరువాత ఇరు వర్గాల వారు వెనుతిరిగారు. ఎందుకనగా అవిశ్వాసులపై ముసల్మానుల ప్రభావం అధికంగా ఉండెను. ముసల్మానుల వద్ద పెద్ద సైన్యం ఉన్నదని, వారికి సహాయ సహకారములు అందుచున్నాయని ఖురైష్‌లు భావించిరి. అందువలనే వారు భయంతో వెనుదిరిగి పారిపోయారు, ముసల్మానులు కూడ వారిని వెంబడించలేదు. (సీరతుల్ హల్బియా, సంపుటి 3, పుట 215-216, హజ్రత్ ఉబైదహ్‌బిన్ హారిస్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002)(సీరత్ ఇబ్నే హష్షామ్ సంపుటి 1, పుట 592, సిరియ ఉబైదహ్ బిన్ హారిస్ (రజి) ప్రచురణ ముస్తఫా అల్ బాబి మిసర్ 1955) (తారీఖే తిబ్రి సంపుటి 2, పుట 12, 1వ హిజ్రి సం॥ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1987).

ముసల్మానులు వెళ్ళినప్పటికి వారిని వెంబడించలేదు, ఒక క్రమ పద్ధతిలో యుద్ధం జరుగలేదు. ఇరువైపుల నుండి పోరాటం జరిగింది, వీరు బాణాలు సంధించారు, వారు బాణాలు విసిరినారు. చివరికి అవిశ్వాసులు పారిపోయినప్పుడు ముసల్మానులు వెనుదిరిగి వచ్చారు.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో ఈ విధముగా వ్రాసినారు: “వాదాన్ యుద్ధం నుండి తిరిగి వచ్చాక, రబీఉల్ అవ్వల్ మాసపు ప్రారంభములో హుజూర్ (స) తమ ఆత్మీయ బంధువుడైనా ఉబైదహ్ బిన్ హారిస్ మత్లబి నాయకత్వంలో 60, 70 మందితో కూడిన వలసవాదుల ఒక సైన్యంను అవిశ్వాసుల వైపు పంపిరి. ఈ సైన్యాన్ని పంపుటకు గల కారణం మక్కాలో గల ఖురైష్‌ల దాడులను అడ్డుకోవడం. ఇక్కడ కారణంను కూడ తెలుపడం జరిగింది. ఖురైషుల దాడులను ఎదుర్కొనుటకు మాత్రమే. ఈ క్రమంలోనే ఉబైదహ్ బిన్ హారిస్ (రజి) కొంత దూరం ప్రయాణం చేసి సనియతుల్ మర్ర అనే ప్రాంతానికి చేరుకోగానే వారికి అక్కడ 200 మంది యువకులతో గల ఖురైష్‌ల సైన్యం అక్రమా బిన్ అబూ జహల్ నాయకత్వంతో అక్కడ గుడారాలను వేసుకొని కనిపించింది. ఇరువర్గాల వారు ఎదురు పడ్డారు, కొంత సమయం వరకు బాణాలతో పోరాడుకున్నారు. కాని ముసల్మానుల వెనుక మరోక పెద్ద సైన్యం ఉండవచ్చును, వారు త్వరలోనే చేరుకోవచ్చును, ఏదో గట్టి ఉద్దేశంతోనే వారు ఇక్కడి చేరుకున్నారనే ఆందోళన ఖురైష్‌లలో కల్గింది. అందుకే వారు పోరాడడంను వీడి పారిపోయారు, ముసల్మానులు వారిని వెంబడించలేదు. కాని ఈ క్రమంలోనే హజ్రత్ మిఖ్దాద్ బిన్ అమ్రూ మరియు ఉత్బా బిన్ ఘజ్వాన్ ఇరువురు అక్రమా బిన్ అబూ జహల్ సైన్యం నుండి స్వయముగా వచ్చి ముసల్మానులలో చేరినారు. అవకాశం లభించినచో ముసల్మానులలో కలసి పోవాలనే ఉద్దేశంతోనే వారు ఈ సైన్యంతో వచ్చినట్లు లిఖించబడడం జరిగింది. పైగా వారు మనస్ఫూర్తిగా ఇస్లాంను స్వీకరించారు, తమ నిస్సహాయం వలన వారికి ఖురైష్‌లను తప్పించుకొని ప్రస్థానం చేసే శక్తి లేకుండెను. వీరి ఈ చర్య వలన బహుశా ఖురైష్‌లు ఆందోళనకు గురై చెడు శకునంగా భావించి పారిపోవాలని నిర్ణయించుకొని ఉండవచ్చును. ఖురైష్‌ల ఆ బృందం వ్యాపార బృందం కాదని చరిత్రలో ఎక్కడ పేర్కొనలేదు. వ్యాపారం ముసుగులో వారు సైన్యంగా, ఆయుధాలతో బయలు దేరినారు. ఈ సైన్యాన్ని గూర్చి ఇబ్నే ఇస్‌హాఖ్ ఒక గొప్ప సైన్యం అనే పదాలను ఉపయోగించారు. ఒక నిర్ధిష్ట లక్ష్యంతోనే వారు అక్కడికి చేరుకున్నారు. వారు చెడుద్దేశంతో అక్కడి చేరుకున్నారని ఖచ్చితముగా చెప్పవచ్చును. సదుద్ధేశంతో వారు అక్కడికి రాలేదు. వారు దాడి చేయుటకే అక్కడికి చేరుకున్నారు, అందుకే ముసల్మానులు కూడ వారిపై బాణాలు సంధించారు. కావున బాణాలు సంధించుటను కూడ అవిశ్వాసులే ప్రారంభించి ఉండవచ్చునని దీని ద్వార ఖచ్చితముగా చెప్పవచ్చును. దైవానుగ్రహంతో ముసల్మానులు అప్రమత్తంగా ఉండడం వలన, అవిశ్వాస వర్గీయులలో నుండి ఇరువురు వచ్చి ముసల్మానులతో కలసి పోవడం వలన వారి ధైర్యం పటా పంచలైనది. ఫలితముగా వారు పారిపోయారు, ఈ చిన్నపాటి యుద్ధం వలన ఇద్దరు ముసల్మానులు ఖురైష్‌ల దౌర్జన్యాల నుండి విముక్తి పొందిన లాభం ముసల్మానులకు కల్గింది. ” (సీరత్ ఖాతమున్నబియ్యీన్ పుట 328-329, రచయిత హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి)).

బదర్ యుద్ధము రోజున వీరు (రజి) ముస్లిముల తరపున వలీద్ బిన్ అత్బతో తలపడిరి. ఈ సంఘటన గురించి పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఒక సూక్తి అవతరించినదని హదీసులలో కథనము గలదు. హజ్రత్ అలీ ఇట్లు ఉల్లేఖించిరి. هٰذٰنِ خَصْمٰنِ اخْتَصَمُوْا فِيْ رَبِّهِمْ (అల్ హజ్ : 20) అను సూక్తి వీరినే గూర్చియే అనగా బదర్ యుద్ధము సందర్భమున తలపడిన హజ్రత్ హంజ బిన్ అబ్దుల్ ముత్తలిబ్, హజ్రత్ అలీ బిన్ అబీ తాలిబ్, హజ్రత్ ఉబైదహ్ బిన్ హారిస్ మరియు అత్బ బిన్ రబీఅ, షైబ బిన్ రబీఅ, వలీద్ బిన్ అత్బ గురించి అవతరించినది. (ముస్తద్రికుల్ సహీహైన్, సంపుటి 2, పుట 419, కితాబు తఫ్సీర్, తఫ్సీర్ సురతుల్ హజ్, హదీస్ 3456, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002).

ఈ సూక్తి భావమేమనగా, వీరు ఇరు వర్గీయులు, వీరు తమ దైవం కోసం పోరాడినారు, ఈ సూక్తి పూర్తిగా ఈ విధముగా గలదు.

هٰذٰنِ خَصْمٰنِ اخْتَصَمُوْا فِيْ رَبِّهِمْ ۔ فَالَّذِيْنَ كَفَرُوْا قُطِّعَتْ لَهُمْ ثِيَابٌ مِّنْ
نَّارٍ ۔ يُصَبُّ مِنْ فَوْقِ رُءُوْسِهِمُ الْحَمِيْمُ

వీరు ఇరు వర్గీయులు, వీరు తమ దైవం కోసం పోరాడినారు, కాని ఈ విషయంలో వ్యతిరేకించిన వారి కొరకు అగ్నితో దుస్తువులు సిద్ధం చేసి యుండును. వారి తలపై మరుగుచున్న వేడి నీటిని పోయడం జరుగుతుంది.

మొత్తానికి ఈ యుద్ధము గురించి సునన్ అబూదావూద్‌లో వివరణ ఇట్లు గలదు. హజ్రత్ అలీ ఇట్లు ఉల్లేఖించిరి. అత్బ బిన్ రబీఅ, అతని వెనుక అతని కుమారుడు, అతని సోదరుడు సైన్యము కంటే ముందుకు వచ్చి మాతో తలపడుటకు ఎవరు వచ్చుచున్నారు? అని అరిచినారు, అందుకు అన్సార్‌లోని చాలా మంది యువకులు మేమని సమాధానమిచ్చిరి. మీరెవరని అత్బ మరల ప్రశ్నించెను. అందుకు మేము అన్సార్ అని వారు బదులిచ్చిరి. అప్పుడు మీతో మాకెలాంటి పని లేదు, మేము మా చిన్నాన కుమారులతో మాత్రమే యుద్ధము చేయదలచితిమని అత్బ ప్రగల్భాలు పలుకెను. అప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఓ హంజా లే, ఓ అలీ లే, ఓ ఉబైదహ్ బిన్ హారిస్ ముందుకెళ్ళుమని ఆదేశించిరి. హజ్రత్ అలీ ఇట్లనిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పిలుపు వినగానే హజ్రత్ హంజ అత్బ వైపు వెళ్ళిరి. నేను షైబ వైపు వెళ్ళితిని. ఉబైదహ్ బిన్ హారిస్ వలీద్‌తో తలపడిరి. అప్పుడు ఇద్దరు పరస్పరం ఒకరినొకరు తీవ్రంగా గాయపర్చుకొనిరి. అనంతరం మేము వలీద్ వైపు వెళ్లి అతణ్ణి హతమార్చి ఉబైదహ్‌ను మేము యుద్ధ మైదానము నుండి వెనక్కి తీసుకొచ్చితిమి. (సునన్ అబూ దావూద్, కితాబుల్ జిహాద్, బాబ్ ఫిల్ ముబారిజత్ హదీస్ 2665)

పరస్సరం తలపడుచున్న సమయంలో అత్బా హజ్రత్ ఉబైదహ్ బిన్‌హారిస్ కాలి పిక్కపై గట్టిగా ఖడ్గంతో దాడి చేయగా వారి కాలిపిక్క సగం తెగిపోయినది. వెంటనే వారిని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధ రంగం నుండి బయటకు తీసుకవచ్చిరి. కాని యుద్ధం తరువాత వారు

బదర్‌కు సమీపములో గల సఫ్రా ప్రాంతములో మృతి చెందిరి. కనుక వారు అక్కడే సమాధి చేయబడిరి. ( అల్ ముస్తద్రిక్ అల సహీాయైయిన్ సంపుటి 3, పుట 207-208, కితాబు మఅరుఫత్ స్సహాబ మిన్ మనాకీబి ఉబైదహ్ బిన్ హారిస్(రజి), హదీస్ 4862, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002).(లుఘాతుల్ హదీస్ కితాబు స్వాద్ పుట 67, ప్రచురణ మీర్ ముహమ్మద్ కుతుబ్‌ఖాన ఆరాం భాగ్ కరాచి).

మరో కథనము ప్రకారము ఉబైదహ్ కాలి పిక్క తెగిపోయి, మూలుగ ప్రవహించుచుండెను. అప్పుడు అనుచరులు హజ్రత్ ఉబైదహ్‌ను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు తీసుకొచ్చిరి. అప్పుడు వారు (రజి) ఓ రసూలుల్లాహ్! నేను అమరుడను కానా? అని ప్రశ్నించిరి. యుద్ధంలో గాయపడిరి, వెంటనే ప్రాణాలు కోల్పోలేకపోయిరి. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎందుకు కాదు? నీవు తప్పకుండా అమరుడవే అని బదులిచ్చిరి. మరో కథనము ప్రకారము హజ్రత్ ఉబైదహ్ బిన్ హారిస్‌ను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు తీసుకొని రాగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి(రజి) తలను తమ తొడపై పెట్టుకొనిరి. అప్పుడు హజ్రత్ ఉబైదహ్ బిన్ హారిస్ (రజి) నేడు ఒకవేళ అబూతాలిబ్ బ్రతికి వుంటే ఎంత బాగుండును. వారి కంటే ఎక్కువ ప్రేమను పొందు హక్కు నాకే చిక్కినది. ఈ దృశ్యాన్ని వారు చూసినచో ఎలా ఉండునో?. ఆ తరువాత వారు అబూతాలిబ్ కావ్యంను వినిపించిరి.

ونسلمہ حتیٰ نصرع حولہ ونذہل عن ابناءنا والحلائل

అనగా ముహమ్మద్‌ను మీకు అప్పగించుచున్నామనేది అసత్యము. వారి చుట్టు ప్రక్కల నుండి మేము ఓటమికి గురి చేయబడి, మా భార్యా పిల్లలను విస్మరించు స్థితి ఏర్పడినప్పుడే ఇది సాధ్యమగును. (అనగా మేము ప్రాణాలతో వున్నంత కాలము ముహమ్మద్ సల్లంనకు ఎవరు హాని కలగించలేరు). ఇవి వారి మనోభావాలు . హజ్రత్ ఉబైదహ్ బిన్ హారిస్ 63 సం॥ల వయసులో అమరులైరి. ( అల్ ముస్తద్రిక్ అల సహీాయైయిన్ సంపుటి 3, పుట 207-208, కితాబు మఅరుఫత్ స్సహాబ మిన్ మనాకీబి ఉబైదహ్ బిన్ హారిస్(రజి), హదీస్ 4863, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002) (అసదుల్ ఘాబ సంపుటి 3, పుట 547, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003).

ఈ అనుచరులను గూర్చి ప్రస్తావించిన తర్వాత నేను ఇండోనేషియాలో సుదీర్ఘ కాలము వరకు సేవలందించిన జీవిత సమర్పితులైన ముబల్లిఘ్ సిల్సిలహ్ గురించి ప్రస్తావించదలచితిని. వీరు 19 నవంబర్ 2018వ తేదీన మృతి చెందిరి. اناللہواناالیہراجعون۔ వీరి పేరు సుయూతి అజీజ్ అహ్మద్. సుయూతి గారు గుండే నొప్పితో బాధ పడేవారు, చికిత్స కోసం వారిని రబ్వా పంపించడం జరిగింది. తాహిర్ హార్ట్ ఇన్‌స్ట్యుట్యూట్‌లో గుండెకు చెందిన ఒక పెద్ద ఆపరెషన్ చేయడం జరిగింది. అయినా కూడ వారు ఆరోగ్యవంతులు కాలేకపోయారు, చివరికి నవంబర్ 19వ తేదిన వారు మృతి చెందిరి. వారి కుటుంబ సభ్యులలో వారి సతీమణి, ఇద్దరు కుమారులు, కుమార్తెలు, పది మంది మనుమలు, మనుమరాళ్ళున్నారు. వీరిలో ఆరుగురు వఖ్ఫెనౌలో కూడ చేరినారు.

సుయూతి అజీజ్ అహ్మద్ 17 ఆగస్టు 1944 తేదీన బోనె దక్షిణ సోలావేసిలో జన్మించిరి. వీరు జామిఅ రబ్వాలో సెప్టెంబర్ 1966 నుండి అక్టోబర్ 1971 వరకు విద్యనభ్యసించిరి. ఏప్రిల్ 1972లో ఇండోనేషియా కేంద్ర ముబల్లిఘ్‌గా వీరి నియామకం జరిగెను. ఆ తరువాత వారి సేవలను గుర్తించి వారికి 1985లో షాహిద్ డిగ్రిని ప్రదానం చేయడం జరిగింది. 2000వ సం॥లో వీరికి హజ్ చేసే అనుగ్రహము లభించెను. 1972 నుండి 1979 వరకు దక్షిణ స్మాత్రా, లాంపూంగ్, జాంబీ, బెంకూలూలో ముబల్లిఘ్‌గా సేవలందించిరి. 1979 నుండి 1981 వరకు ముఅల్లిమీన్ తరగతిలో ఉపాధ్యాయునిగా సేవలందించిరి. 1981లో జమాఅత్ పోర్బుకేతూలో ముబల్లిఘ్‌గా నియమించబడిరి. అనంతరం 1982లో ముఅల్లిమ్, ముబల్లిఘ్ తరగతుల కొరకు ఉప డైరెక్టర్‌గా నియమించబడిరి. 1982 నుండి 1992 వరకు జామిఅ అహ్మదియ్య ఇండోనేషియాలో ప్రిన్సిపల్‌గా సేవలందించిరి. ఈ మధ్య కాలంలోనే వారికి జామిఅ నుండి షాహిద్ డిగ్రి లభించినది. 1992 నుండి 2016 వరకు 20 సం॥లు ప్రచార సారథిగా సేవలందించిరి. 2016 నుండి తుది శ్వాస వరకు జామిఅ అహ్మదియ్య ప్రిన్సిపల్‌గా సేవలందించిరి.

సుమాత్రికి చెందిన అబ్దుల్ వాహిద్ ముబల్లిఘ్ సిల్‌సిలా గారి కుమార్తే మరియు మౌలాన అబ్దుల్ బాసిత్ సాహెబ్, ఇండోనేషియా అమీరే జమాఅత్ గారి సోదరి అయినా అఫీపా సాహిబాతో వీరి వివాహం 1973లో జరిగింది. వీరి ద్వారా సుయూతి సాహెబ్‌కు ఖాలిద్, హారిస్ అబ్దుల్ బారి, సాఅదత్ అహ్మద్, ఆలియత్ అతియతుల్ అలీం అను సంతానం కల్గినది. 2009లో అఫీఫా సాహిబా గారు మృతి చెందిరి. ఆ తరువాత సుయూతి గారు అరీనా దమయంతి సాహెబా గారిని వివాహమాడిరి. వీరి ద్వారా సుయూతి గారికి ఎలాంటి సంతానం కలుగలేదు. వారు తమ కుటుంబములో అహ్మదియ్యత్ ప్రవేశించిన విషయమును ఎం.టి.ఏ లో ఇచ్చిన ఒక ఇంటర్‌వ్యూలో ఇట్లు తెలిపిరి. నేను, నా కుటుంబీకులు బైఅత్ చేయుటకు ప్రధాన కారణమేమనగా తుది కాలములో ఇమామ్ మహ్దీ అవతరించును, కనుక అతడు అవతరించినప్పుడు మీరందరు వారిని విశ్వసించవలెనని మా తాత (తండ్రి గారి తండ్రి) ఆదేశించిరి. ఈ ఆదేశమును పాటించుటకు మా కుటుంబము రెండు సార్లు ప్రస్థానము చేసినది. 1959 సం॥లో మా కుటుంబము లాంపింగ్ వైపు ప్రస్థానము చేయగా, ఆ తరువాత కాలంలో అనగా 1963 సం॥లో ఒక ముబల్లిఘ్ మౌలానా జేని ధలాన్ గారు ప్రచారము కొరకు లాంపింగ్ వచ్చి, ఇమామ్ మహ్దీ అవతరించారని తెలిపిరి. అందుకు ఇమాం మహ్ది వచ్చినట్టు ఆధారాలేవని నేను వారిని ప్రశ్నించిని, అందుకు వారు “ అల్ మసీహ్ ఆఖిర్ జమాన్ కి సదాఖత్” అనే పుస్తకమును నాకు అందించి దానిని చదవమని ప్రోత్సహించిరి. ఆ పుస్తకమును చదివిన తరువాత అవతరించ వలసిన ఇమాం మహ్ది అవరించారని నాకు నమ్మకం కల్గింది. పైగా ఆ ఇమాం మహ్ది హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అని కూడ తెలిసింది. కనుక 13 ఫిబ్రవరి 1963 తేదీన 19 సం॥ల వయసులో నేను, మా కుటుంబ సభ్యులు 40 మంది మౌలానా జేని ధలాన్ గారిచే బైఅత్ చేసితిమి.

మరల వారిట్లు తెల్పిరి: 1963లో రబ్వా నుండి వకీలుత్తబ్షీర్ గారు బాండుంగ్ పర్యటణకు వచ్చిరి.ా సమయంలో నేను కూడ అక్కడే ఉన్నాను. జమాఅత్ కార్యక్రమాలను చూసి, ముబల్లిఘ్‌లను కలుసుకున్న తరువాత నాపై జమాఅత్ యొక్క సత్యత గతంలో కన్న అధికముగా బహిర్గతమైనది. ఫలితముగా జామిఆలో ప్రవేశించమని కూడ ప్రోత్సహించడం జరిగింది. దక్షణ సుమత్రాకు చెందిన ముబల్లిఘ్ మౌలాన అబూబకర్ అయ్యూబ్ గారు నూతన అహ్మదీయులకు తరగతుల శిక్షణ నివ్వడం కోసం లాఫింగ్ వచ్చిరి. ఆ తరువాత వారు ప్రచార సారథులైన మౌలాన సయ్యద్ షా ముహమ్మద్ జీలాని గారికి బూ గిస్ జాతికి చెందిన కొందరు వ్యక్తులు జమాఅత్‌ను స్వీకరించినట్లుగా, కాని వారి జాతికి చెందిన వారిలో ఇప్పటి వరకు ఎవరు కూడ ముబల్లిఘ్ కాలేదని, జావా మరియు సిందా జాతుల నుండి ముబల్లిఘ్‌లు అయ్యారని ఒక ప్రాథమిక సమాచారంను అందించిరి. అంతేగాకా రబ్వాలోని జామిలో చదివించుటకు బూ గిన్ జాతికి చెందిన వారిలో అర్హత గల ముగ్గురు యువకులు కూడ ఉన్నారని వారు వ్రాసి పంపిరి. ఆ ముగ్గురిలో నేను ఒకడిని. మా ముగ్గురిని రబ్వాలోని జామిలో చేర్పించుటకు సిఫారిస్సు కూడ చేయడమైంది. పాస్‌పోర్ట్‌లు తయారు చేసుకొమ్మని మాకు సూచించడం జరిగింది. కాని ఆ రోజులలో ఇండోనేషియా రాజకీయ పరిస్థితులు సరిగా లేనందున మా పాస్‌పోర్ట్‌లు తయారు కాలేదు. ఆ తరువాత 1966లో ప్రచార సారథులైన మౌలాన ఇమామొద్దిన్ గారితో కలసి పాకిస్తాన్ రాయబార కార్యాలయంలో విసా కోసం దరఖాస్తు చేసుకోగా 15 నిమిషాలలో విసా లభించింది. ఆ తరువాత కరాచి చేరుకున్నాము, ఒక రాత్రి అక్కడే గడిపాము. అక్కడి నుండి రైలు ద్వారా రబ్వాకు చేరుకున్నాము. ఆ తరువాత స్టేషన్ నుండి కాలి నడకన నేను జామిఆ చేరుకున్నాను.

మరల వారిట్లు తెల్పిరి. జామిఅకు చెందిన అనేక మంది విద్యార్థులు నన్ను సాధరముగా ఆహ్వానించిరి. ఒక క్రొత్త ప్రపంచం, ప్రారంభములో ఎన్నో సమస్యలు, కాని తరువాత కాలంలో అన్నింటిని అలవాటు చేసుకున్నాను. మూడు రోజుల తరువాత నాకు జామిఅలో ప్రవేశం లభించింది. ఉపాధ్యాయులలో ఒకరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులు హజ్రత్ మాస్టర్ అతా ముహమ్మద్(రజి) గారు ఉండేవారు. రబ్వాలో చదువుకుంటున్న రోజులలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనేక అనుచరులతో భేటి అగు అనుగ్రహము నాకు లభించెను. ప్రతి రోజు ఒక అనుచరుడిని కలుసుకునే అవకాశం కోసం ఎదురుచూచే వాడిని, వారిని కలుసుకున్న తరువాత వారితో ముచ్చటిస్తూ వారి పాదాలను నొక్కేవాడిని. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్‌తో జరిగిన ఒక ఆనందకరమైన భేటిని వారిట్లు ప్రస్తావించిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ ఖలీఫాగా

ఎన్నికైనప్పుడు మేము వారితో మొదటి సారి భేటీ కాగా వారు మమ్ములను ఆలింగనం చేసుకొనిరి. మా చెంపలపై సుతిమెత్తగా తమ హస్తమును తట్టుచు ఇతర దేశాల నుండి వచ్చిన వారందరితో వీరు ఇండోనేషియా నుండి వచ్చినారని గుర్తు చేస్తూ, మీరందరు ఎంతో దూరము నుండి ఇక్కడికి వచ్చిరి. కనుక మీరందరు నా కుమారులని, ఏమైన కష్టాలు ఉన్నచో నా వద్దకు రమ్మని హుజూర్ (రహ్మ) తెల్పిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ ఆధ్యాత్మిక కాంతి సదా మా వెన్నంటే వుండెను. తద్వారా మా కష్టములన్ని తొలగిపోయెను. నేను ఇండోనేషియాకు తిరిగి వెళ్ళేటప్పుడు హుజూర్‌తో భేటి అగుటకు వెళ్ళితిని. మీకేమైనా అవసరమున్నదా అని హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ అడిగిరి. నాకు పుస్తకములు కావాలని నేను చెప్పగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ స్వయంగా తమ కలముతో సుయూతికి పుస్తకములు ఇవ్వండని ఒక పత్రము వ్రాసిచ్చిరి. కనుక రూహానీ ఖజాయిన్ పూర్తి సెట్ (హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకముల 23 సంపుటిలు) నాకివ్వబడెను. అది ఇప్పటి వరకు నా వద్ద గలదు. బయలు దేరే ముందు హుజూర్ చాలా సమయము వరకు నన్ను కౌగిలించుకొని నా చెవిలో ఇట్లనిరి. తమ యజమానిని ఎన్నడు మోసము చేయకు. ఇదే నా ఉపదేశము.

మరొక సంఘటనను వారు ఇలా తెల్పినారు. 1993లో అంతర్జాతీయ బైఅత్ కార్యక్రమమును విజయవంతం చేయుటకై ఇండోనేషియా అమీర్ సాహెబ్ షరీఫ్ అహ్మద్ లూబిస్ గారు నన్ను ఫ్లఫైన్ పంపినారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబే రహ్మాహుల్లాహ్ తాలా ఆదేశానుసారం పంపుచున్నట్లు కూడ తెల్పిరి. ఆ విషయంను తెల్పుచు మరల వారిట్లు తెల్పిరి. నేను చాలా బలహీనుడను, అక్కడి ప్రజల భాష కూడ నాకు రాదని సమాధానమిచ్చాను. కాని అమీర్ గారు నాకు నీపై పూర్తిగా నమ్మకం గలదని ఆత్మవిశ్వాసంను వ్యక్తపర్చిరి. అందుకు నేను ఒకవేళ మీకు నమ్మకం ఉన్నచో, ఇదే మీ ఆదేశమైనచో నేను వెళ్ళుటకు సిద్దముగా ఉన్నానని తెల్పినాను. కావున ఆదేశానుసారం నేను నా సెంటర్‌నుండి బయలుదేరాను. అక్కడికి చేరుకొనుటకు మనీలా మరియు జంబోంగా పట్టణాల నుండే వెళ్ళవలసి యుండెను. రాత్రివేళ ఆయా పట్టణంలో బస చేసి నేను భోజనం చేశాను. కాని అజీర్ణం వలన చాలా ఇబ్బంది కల్గింది. నీరసం ఎక్కువైనది. ఆ సమయంలో ఓ అల్లాహ్ ! ఒకవేళ నేను ఇక్కడ మరణించినచో నా జనాజ చదువుటకు చుట్టు ప్రక్కల ముసల్మానులు కూడ లేరు, నన్ను నీవే కాపాడుమని నేను దుఆ చేశాను. ఆ రోజు రాత్రి స్వప్నంలో ఒక నర్సు యూనిఫాం ధరించి నా వద్దకు వచ్చి , నా తలపై తన చేతిని త్రిప్పుచూ ఊదినది. అప్పుడు నా శరీరం చల్లబడిందని నేను గ్రహించాను. ఆ చల్లదనం నా కాలి వ్రేళ్ళనుండి బయటికి వెళ్ళినట్లు నాకు అనిపించింది. ఉదయం వరకు నేను ఆరోగ్యవంతుడినైనాను. ఆ తరువాత నేను తావి తావి వైపు ప్రయాణం చేశాను. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అక్కడ మూడు నెలలోనే 130 మంది బైఅత్ చేసి అహ్మదియ్యత్‌ను స్వీకరించారు.

అబ్దుల్ బాసిత్ అమీర్ జమాఅత్ ఇండోనేషియా గారిట్లు వ్రాసిరి. వీరు సుయూతి అజీజ్ గారిని తన భావ గారిగా, ఒక ముబల్లిఘ్‌గా ఎంతో దగ్గరి నుండి చూసిరి. ఎన్నో విషయాలను తెలుసుకొనిరి. ఎంతో నిరాడంబర వ్యక్తిత్వము కలిగిఉండేవారు. వినమ్రత, విధేయతకు ఆదర్శవంతులు. అన్నిస్థితులలోను సహనము, ఓర్పును వహించేవారు. దుఆలు చేయువారు, తహజ్జుద్ చదివేవారు, అల్లాహ్ తఆలాపై ఎంతో విశ్వాసము కలిగివుండేవారు. ఖిలాఫత్ వ్యవస్థ, ఖలీఫాల పట్ల ఎంతో విశ్వసనీయత, హృదయపూర్వక ప్రేమానురాగము, అభిమానము కలిగివుండేవారు. తమ వ్యక్తిగత పనులపై జమాఅత్ పనులకు ప్రాధాన్యతనిచ్చేవారు. వారికి అప్పగించిన బాధ్యతలు, అధికారాలను, పనులను ఎంతో స్వచ్ఛతతో, విధేయతతో నెరవేర్చిరి. వారు ఒక ముబల్లిఘ్‌గా, జామిఅలో ఉపాధ్యాయులుగా, జామిఅ ప్రిన్సిపల్ గా, ప్రచార సారధులుగా జీవిత సమర్పితులందరికి ఒక ఉన్నతమైన ఆదర్శవంతునిగా నిలిచారు.

ఇండోనేషియా జామిఅ యొక్క ఉప ప్రిన్సిపల్ గారైన మఅసూమ్ గారిట్లు వ్రాసిరి. సుయూతి గారు జామిఅలో మూడవ, నాలుగవ, ఐదవ తరగతి విద్యార్థులకు ఖుర్‌ఆన్ కరీం అనువాదంను నేర్పించేవారు. చివరి తరగతి విద్యార్థులకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రచనలను బోధించేవారు. అందుకై వారు ఇర్ఫానే ఇలాహి అనే పుస్తకమును ఇండోనేషియా భాషలోకి అనువాదం చేశారు. అనారోగ్యం వలన వారికి బలహీనత ఆవహించినప్పుడు, నడవడం కష్టమైనప్పుడు వారి కార్యాలయంలోకే విద్యార్థులు వచ్చి పాఠాలు నేర్చుకునేవారు. రబ్వాకు వెళ్ళడానికి ముందు రోజు కూడ అనగా నవంబర్ 8వ తేదిన వారు పాఠాలు బోధించారు. జామిఅకు షాహిద్ డిగ్రి స్థాయి అనుమతి లభించింది. ఖలీఫతుల్ మసీహ్ ఇందుకు అనుమతినిచ్చారు, కావున వారి ఆశయాలను నెరవేర్చుటకు మీరు చాలా శ్రమించండి అని పదే పదే తెలుపేవారు.


వారి కుమార్తె మర్దియా గారిట్లు వ్రాసిరి. మా నాన్న గారు తమ జీవితమును సంపూర్ణ రీతిలో సమర్పించిరి. తమ జీవితమును జమాఅత్ పనులకు అంకితం చేసిరి. అయినా కూడ మేము దీనిని తక్కువగానే భావిస్తున్నాము. ఇదే ఒక జీవిత సమర్పితుని జీవితం. జీవిత సమిర్పితుని జీవితమంతయు జమాఅత్ పనులకే పరిమితం కావాలని వారు వారి పిల్లలకు కూడ నేర్పినారు. శిక్షణ నిచ్చు విషయంలో మా నాన్న గారు ఎక్కువ ఉపదేశించక తమ ఆచరణతో ఆదర్శంగా నిలిచేవారు. మా తల్లి గారు అనారోగ్యమునకు గురైనప్పుడు ఎంతో సహనంతో వారికి సేవలు చేశారు, పైగా ఇంటి పనులన్ని కూడ నాన గారే చేసేవారు. రమజాన్ మాసంలో సహరి మరియు ఇఫ్తారి కూడ వారే స్వయముగా చేసుకునేవారు. ఫలాన నాపని చేయమని ఎవరిని వారు అడుగలేదు. తమ పనులను తామే స్వయముగా చేసుకునేవారు.

వారి కుమారుడు సాఅదత్ అహ్మద్ గారిట్లు వ్రాసిరి. ఎంతో ఓర్పుతో మాకు క్రమ శిక్షణను నేర్పినారు. కాని నమాజ్ విషయంలో మాపై చాలా శ్రద్ధ చూపేవారు. ఒకవేళ నేను మస్జిద్‌లో కనిపించనిచో నన్ను వెదుకుతూ వచ్చి మస్జిద్‌కు తీసుకవెళ్ళేవారు. నమాజ్‌ను వీడకూడదని, ఫర్జ్ నమాజ్‌లతో పాటు సున్నత్ నమాజ్‌లు సలుపవలెనని, ప్రతిరోజు ఖుర్‌ఆన్ పారయణం చేయవలెనని పదే పదే బోధించేవారు.

వారి మరో కుమార్తె అమ్తుల్ అలీమ్ ఇట్లు వ్రాసిరి. మా నాన్న గారు సదా సత్యమే పలికేవారు, పరిహాసానికైనను తమ పిల్లలతో కూడ ఎన్నడు అబద్ధమాడేవారు కాదు. తహజ్జుద్ ఎన్నడు విడిచేవారు కాదు, సదా మస్‌జిద్‌నకు వెళ్లి నమాజ్ సామూహికంగా సలుపేవారు. అనారోగ్య సమయాలలో తప్ప మరెన్నడు కూడ వారు ఇంట్లో ఫర్జ్ నమాజ్‌లను సలుపడంను నేను చూడలేదు.

వారి రెండవ సతీమణి ఇట్లనిరి. రబ్వాకు బయలు దేరే ముందు నా కుటుంబము, నా సర్వస్వము, నా వారసులు ఖిలాఫతే, నా జీవితము, నా మరణము జమాఅత్ కొరకే అని చెప్పిరి. ఈ సంవత్సరం జర్మని జల్సా సాలానకు కూడ ఎంతో ఉత్సాహంతో వచ్చిరి. అనారోగ్యముతో ఉన్నారని పిల్లలు తెల్పినారు. ఖలీఫాను కలుసుకోవాలని కోరిక ఉన్నందున వారు వచ్చారు నన్ను కలిసారు. అదే వారి చివరి కలయిక. అక్కడ జర్మనిలో వారు నన్ను కలిసిరి. వారి సతీమణి మరల ఇట్లనిరి. వీరు మంచి భర్త. విధేయతను నేను వీరి నుండే అలవర్చుకున్నాను. జమాఅత్ పనులలో తమ ఆరోగ్యమును గూర్చి గాని శరీరంను గూర్చి గాని ఎన్నడు పట్టించుకోలేదు.

సుయూతి గారి అల్లుడు జకీ గారిట్లు తెల్పిరి. 2005లో కేంద్ర కార్యాలయంపై దాడి జరుగబోతుందని తెలిసిన వెంటనే కార్యాలయమును




కాపాడుటకు యువకులు రావలెనని కోరగా, సుయూతి గారు కూడ అక్కడికి చేరుకొనిరి. ఆ సమయంలో నేను కూడ అక్కడే ఉన్నాను. ఆ సమయంలో సుయూతి గారు ప్రచార సారధులుగా బాధ్యతలు చేపట్టుచుండిరి. వారు భయపడినట్లు నేను ఎన్నడు చూడలేదు. అర్ధ రాత్రి వరకు ఎంతో ధైర్యంతో వారు యువకులను కలిస్తూ ఉండేవారు. వారికి ధైర్యానిచ్చేవారు. వారిలో ఖిలాఫత్ పట్ల చాలా అభిమానంను  చూశాను. పైగా వారు నేను జీవిత సమర్పితుడిని, నేను ఏది చేసినను ఖలీఫా గారి అనుమతితో, వారి ఆదేశంతోనే చేస్తానని కూడ తెలుపేవారు. 2017లో వారికి ఒక్కసారిగా గుండేనొప్పి వచ్చింది. వారు సరిగా మాట్లాడేవారు కాదు. అయినా కూడ వారు పుస్తకాల పఠనాన్ని మాత్రం వీడలేదు. జామిఅకు వెళ్ళి ఏదో ఒక విధముగా విద్యార్థులకు పాఠాలు బోధించాలని ఎల్లప్పుడు చూసేవారు.

అహ్మద్ గారు సెక్రటరి తర్బియత్ (శిక్షణాధికారి) ఇట్లు తెల్పిరి. ఎవరి ద్వారనైన ఒక మంచి సలహా లభించినచో వారికి మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలుపేవారు. ఏదేని పనిలో ఏదేని సమస్య వచ్చినచో ఇతరులతో సలహాలను కోరేవారు.  అహ్మద్ నూర్ ముబల్లిఘ్ం గారిట్లనిరి. ఎల్లప్పుడు నిరాడంబరముగా ఉండేవారు.  కాని గౌరవంగా ఉండేవారు. వృద్ధాప్యంలో కూడ వారు జమాఅత్ పనులను నవయువకుల వలే ఎంతో చురుకుగా చేసేవారు. వారు నాకొక ఉపదేశము ఎల్లప్పుడు చేసేవారు. అదేమనగా అల్లాహ్ తఆలాను ఎన్నడు విస్మరించకు, అల్లాహ్ తఆలాతో యాచించుచుము. అతడు తన దాసుని దుఆను ఎన్నడు రద్దు చేయడు. షాహిద్ క్లాస్ కొరకు ఇంటర్వ్యూ ఇచ్చునప్పుడు వారు రోధిస్తూ, కంపిస్తూ ఈ అంకితంను ఎన్నడు వీడకుమని సూచించారు. అంకితమును  వీడువారు చాలా నష్టమునకు గురి అవుతారని పదే పదే హెచ్చరించేవారు.

మరొకరు ఇలా తెల్పిరి. సుయూతి గారు ఒకసారి కందారికి వచ్చారు, ఆ సమయంలో వారు ఇలా సూచించారు. ఒక ముబల్లిఘ్‌కు జమాఅత్ వ్యవస్థను అనుసరింప జేయడంలో అంతర్గత బహిర్గత సమస్యలు ఎన్ని వచ్చినా కూడ వాటికి భయపడకుండా నిర్భయముగా ముందుకు అడుగువేయవలెను. దేవుని సహాయ సహకారాలు మీ వెంటనే ఉండుననే నమ్మకమును  ఏర్పర్చుకొనుము. కాని స్వీయ తప్పిదాల వలన జమాఅత్ సభ్యులకు ఆరోపణలు  చేయు అవకాశంను కల్పిస్తున్నచో తనను తాను పరిశీలించుకోవాలి. తమలో మార్పును తప్పక కల్పించుకోవలెను. జమాఅత్ పనులలో ఎన్నడు ఆందోళన చెందకూడదు, అల్లాహ్‌పై పూర్తి విశ్వాసాన్ని  కల్గి ఉండుము. సదుద్దేశంతో పనులను చేపట్టుము. ఒకవేళ ఏవేని బలహీనతలు ఉన్నచో వాటిని దూరం చేసుకొనుటకు ప్రయత్నించుము. ఖాలిద్ అహ్మద్ ఖాన్ ముబల్లిఘ్ గారిట్లు వ్రాసిరి. జామిఅలో విద్యాభ్యాసం చేస్తున్న  సమయంలో సుయూతి గారు గుణగణాల పరంగా, ఆధ్యాత్మిక పరంగా మాకు ఒక ఆదర్శవంతుడిగా నిలిచారు. సామూహిక నమాజ్‌లకు అధిక  ప్రాధాన్యతనిచ్చేవారు. ఎల్లప్పుడు సమయానికి అనుకూలంగా, కొన్ని సందర్భాలలో చాలా సమయం ముందే నమాజ్ కొరకు మస్జిద్‌కు వచ్చేవారు. అనారోగ్యముతో ఉన్నప్పటికి చివరి క్షణాల వరకు నమాజ్ కొరకు  అధిక శ్రద్ధ చూపేవారు.

ఇలాగే ముబల్లిఘ్ హాషిమ్ గారిట్లు వ్రాసిరి. సుయూతి అజీజ్ గారికి జామిఅలో  కలాం బోధించే అవకాశం లభించింది. వారు పాఠాలు బోధించు సమయంలో విద్యార్థులను ప్రశ్నించేవారు, విద్యార్థులు ఇచ్చు సమాధానాలను ప్రోత్సహించేవారు. అహ్మదియ్య జమాఅత్ సత్యమునకు అన్నిటికంటే పెద్ద నిదర్శనము ఏమిటని ఒక సారి వారు మమ్ములను ప్రశ్నించిరి. ఇందుకు మేము పవిత్ర ఖుర్‌ఆన్, హదీస్ ప్రకారమే ఒక్కొక్కటిగా సమాధానిమిచ్చాము. కాని వారిట్లనిరి. ప్రతి అహ్మది తనను తాను సత్య నిదర్శనముగా భావించుకోవలెను.  మనలోని ప్రతి ఒక్కరు ఈ జమాఅత్ సత్యమునకు సాక్షిగా నిలిచే విధంగా తమను తాము ప్రతిభావంతులుగా చేసుకోవలెనని పదే పదే తెలుపేవారు. ఇది వారు ఇచ్చిన శిక్షణ.ఖుత్బాలను చాలా శ్రద్ధగా వినేవారు. అనంతరం విద్యార్థులతో ఖుత్బాల విషయములపై చర్చించేవారు. విద్యార్థులు ముఖ్యమైన అంశములు వ్రాసుకున్నారా లేదా అని నిర్ధారించుకొనేవారు. వర్తమాన ఖలీఫా సందేశమును అర్థము చేసుకున్నారా లేదా అని గమనించేవారు. ఖిలాఫత్ విధేయత వహించాలని ఎల్లప్పుడు ఉపదేశించేవారు.

శంషూరి మహమూద్ ముబల్లిఘ్ గారిట్లు వ్రాసిరి. సుయూతి గారు ఒక సఫలీకృతులైన జీవిత సమర్పితులు . జీవితంను అంకితం చేసిన తరువాత నిర్లక్ష్యం వహించకూడదని వారు ఒకసారి నాకు హితోపదేశం చేశారు. అంకితం నుండి బయటకు రావడం అనగా తనను తాను జమాఅత్ నుండి తొలిగించుకోవడమని అర్థం. ఈ విషయాన్ని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. వారు ఈ పదాన్ని ఉచ్చరించునప్పుడు వారి కన్నులలో కన్నీరు వారి కనుపాపలు ఎర్రగా  ఉండడంను  చూశాను.

యూసుఫ్  ఇస్మాయిల్ ముబల్లిఘ్‌గారిట్లు వ్రాసిరి. నన్ను రీజనల్ ముబల్లిఘ్‌గా మార్చినప్పుడు నేను వారిని కలుసుకొనుటకు  వెళ్ళాను. ఆ సమయంలో వారు ప్రచార సారధులుగా బాధ్యతలు చేపట్టుచున్నారు.  నన్ను ఎందుకు రీజనల్ ముబల్లిఘ్‌గా నియమించారు, నాలో చాలా లోపాలున్నాయి, నేను బలహీనున్ని, నాకు ఎలాంటి అనుభవం లేదు, మంచి అనుభవం ఉన్నవారిని ఇందుకు నియమించమని  యూసుఫ్ గారు వారితో అనగా, అందుకు వారు ఎంతో సాధారణముగా, అప్యాయతతో ఇలా సమాధానమిచ్చిరి. నీవు అర్హుడవని నీకెవరు చెప్పారు.  నీవు నేర్చుకోవాలనే ఉద్దేశంతోనే నిన్ను రీజనల్ ముబల్లిఘ్‌గా నియమిస్తూ నీకు ఈ బాధ్యతను అప్పగించడం జరుగుతుంది. మరల సుయూత్ గారిట్లనిరి. మనం బలహీనులము. ఏమి చేయలేము. ఒకవేళ అల్లాహ్‌తాలాతో  మనకు గట్టి అనుబంధమున్నచో మనపనులన్ని సులువుగా జరుగుతాయి.  నీవు రీజనల్  ముబల్లిఘ్‌వే అయినను లేదా సాధారణ ముబల్లిఘ్ంవే అయినను అల్లాహ్ తాలాతో గట్టి అనుబంధమును ఏర్పర్చుకోవాలనే విషయాన్ని ఎల్లప్పుడు గుర్తుంచుకొనుము. అప్పుడే మీకు విజయం చేకూరును, మీ పనులు  సులువుగా జరుగుతాయి.

ఎం.టీ.ఏ జనరల్ మేనేజర్ అఖా నూర్ గారిట్లు వ్రాసిరి: ఒకసారి ఒక సమస్య వచ్చిపడింది. దుఆ చేయమని నేను వారికి సందేశాన్ని పంపినాను, ఆ సమయంలో నాకు ఎలాంటి సమాధానం రాలేదు. తరువాత వారు నా ఫోన్ నంబర్ ఇతరులతో  తీసుకున్నారు. మరుసటి రోజు అనుకోకుండా నేను వారిని కలిసాను. వారు వెంటనే నీవు నన్ను దుఆ చేయమని లెటర్ వ్రాసినావు. కాని ముందు నీ సమస్యలను దూరం చేయమని ఖలీఫాకు లెటర్ వ్రాసినావా? అని ప్రశ్నించిరి. దుఆ కొరకు లెటర్ వ్రాసానని సమాధానమివ్వగా వారు చాలా  సంతోషించారు. ఇలానే నడుచుకోవాలని కూడ ప్రోత్సహించిరి. ఆ సమయంలో వారి కన్నులలో నీరు కారుచుండెను. వారి మాటలలో ఖిలాఫత్ పట్ల గల అభిమానం ఉట్టిపడుచుండెను.

ఈ విధముగా ఖిలాఫత్ ప్రస్తావన ఎప్పుడు వచ్చిన వారు భావోద్వేగాలకు లోనయ్యేవారు.  అల్లాహ్ తఆలా కృపానుసారము వీరు వసియ్యత్ చేసివుండిరి. వారి పార్థివ దేహం 23 నవంబర్ తేదీన ఇండోనేషియా చేరెను. 24 నవంబర్‌న కేంద్ర పారూమ్‌లోని మూసీల సమాధి స్థలంలో సమాధి చేయబడిరి. అల్లాహ్ తఆలా వారి స్థాయి అంతస్థులను పెంచుగాక! జన్నతుల్ ఫిర్‌దౌస్‌లో గొప్ప స్థాయి అందించుగాక! వారి కటుంబ సభ్యులకు సహనము కల్పించుగాక! వారి సంతానము, భావి తరాలు వారి అడుగుజాడన నడుచుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక!

(ఖుత్బా సానియ తరువాత హుజూర్ అన్వర్ ఇట్లనిరి. నమాజ్‌ల తరువాత వారి జనాజను చదువించెదను).

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | “మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు.” (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

**దుఆ ఆశించువారు: దర్గా , జమాఅత్ అహ్మదియ్య విశాఖపట్నం. (ఆంధ్ర ప్రదేశ్)**

| **ఇమామ్ వాఖ్యములు** | **“ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు”** **(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

**దుఆ ఆశించువారు: మహ్మూద్ అహ్మద్ బాబు, అమీర్ జిల్లా మహ్‌బూబ్ నగర్ (తెలంగాణ)**

# జుమా ప్రసంగము

నేడు ప్రస్తావించబడుచున్న అనుచరులలో మొదటి పేరు హ౭్రజత్ ఉబైద్ బిన్ జైద్ అన్సారి గారిది. వారు బనూఅజ్లాన్ తెగకు చెందినవారు. బదర్, ఉహద్ యుద్ధములలో పాల్గొనిరి.

మరో అనుచరులు జాహిర్ బిన్ హరాం అల్అష్జయీ. వీరు కూడ బద్రి అనుచరులే. వీరు అష్జఅ తెగకు చెందినవారు. బదర్ యుద్ధములో ఆంహ౭్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట పాల్గొనిరి. హ౭్రజత్ అనస్ బిన్ మాలిక్ రజి. ఇట్లు ఉల్లేఖించిరి. గ్రామీణులలో జాహిర్ నామము గల ఒక వ్యక్తి యుండెను. అతడు గ్రామముల నుండి ఆంహ౭్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు కానుకలు తీసుకొని వచ్చేవాడు. అతడు తిరిగి వెళ్ళే సమయమున ఆంహ౭్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ అతనికి చాలా ధన, సామాగ్రి ఇచ్చి పంపేవారు. జాహిర్ మా గ్రామీణ మిత్రుడు, మేము అతనికి పట్టణ మిత్రులమని ఆంహ౭్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనేవారు.

హ౭్రజత్ ఉమర్ ప్రమాణము చేయించి నా రక్షక కవచం ధరించమని ఉహద్ యుద్ధము రోజున హ౭్రజత్ జైద్‌కు ఇచ్చిరి. హ౭్రజత్ జైద్ కొంత సమయము వరకు రక్షక కవచం ధరించి అనంతరం విప్పి వేసిరి. హ౭్రజత్ ఉమర్ రక్షక కవచం విప్పి వేయుటకు కారణం అడగగా ఏ షహాదత్‌ను మీరు ఆశించుచున్నారో దానిని నేను కూడ ఆశించుచున్నాననిరి. ఇలా ఇద్దరు రక్షక కవచం విప్పి వేసిరి.

ముసల్మా కజ్జాబ్ అనుచరులలో ఒకరైన రజ్జాల్ బిన్ ఉన్‌ఫూత్ హ౭్రజత్ జైద్ బిన్ కత్తాబ్ చేతిలోనే హతమయ్యేను. ఒక కథనములో రజ్జాల్ బిన్ ఉన్‌ఫూత్ పేరు నహాల్ అని కూడ గలదు. ఈ వ్యక్తి ముందుగా ఇస్లాంను స్వీకరించెను, ప్రస్థానం చేసెను. ఆ తరువాత ఖుర్‌ఆన్‌ను కంఠస్తం చేసెను. తరువాత కాలంలో ముసల్మా కజ్జాబ్ అనుచరులలో కలిసినాడు. (అందుకే ఎల్లప్పుడు అంతిమ క్షణాలు మంచిని కూడి ఉండాలని దుఆ చేయాలి).

హ౭్రజత్ ఉబాదహ్ బిన్ ఖష్‌ఖాష్ బదర్ యుద్ధములో పాల్గొనిరి. వారు ఖైస్ బిన్ సాయిబ్‌ను బదర్ యుద్ధములో బంధించిరి. ఉహద్ యుద్ధములో హ౭్రజత్ ఉబాదహ్ బిన్ ఖష్‌ఖాష్ అమరులైరి. వారిని హ౭్రజత్ నుమాన్ బిన్ మాలిక్, హ౭్రజత్ ముజ్‌జర్ బిన్ జియాద్‌తో పాటు ఒకే సమాధిలో పెట్టిరి.

మరో అనుచరులు హ౭్రజత్ హారిస్ బిన్ ఔస్ బిన్ మఆజ్ గలరు. ఔస్ తెగ నాయకులు హ౭్రజత్ సాద్ బిన్ మఆజ్ సోదరుని కుమారులు. బదర్, ఉహద్ యుద్ధములలో పాల్గొనిరి. వీరు 28 సం॥ల వయసులో ఉహద్ యుద్ధములో అమరులైనారని వీరి గురించి కథనము గలదు. కాని మరో కథనము ప్రకారము వారు ఉహద్ యుద్ధములో అమరులు కాలేదు. ఈ క్రమంలోనే హ౭్రజత్ ఆయిషా (రజి) ఇలా ఉల్లేఖించిరి. ఖందఖ్ యుద్ధం తరువాత నేను ప్రజల అడుగులను అనుసరించాను. నేను నా వెనకాల నేల చప్పుడు విన్నాను. వెనుదిరిగి చూడగా హ౭్రజత్ సఅద్ బిన్ మాఅజ్ కనిపించిరి. ఆ సమయంలో వారి సోదరుని కుమారుడు హారిస్ బిన్ ఔస్ కూడ వారి వెంట ఢాలును పట్టుకొని ఉండిరి. ఈ కథనము ద్వారా తెలియునదేమనగా వారు ఉహద్ యుద్ధం తరువాత కూడ సజీవంగానే ఉన్నారు.

ఇది అతని పరిస్థితి,దీనిని గూర్చి గతంతో కూడ ప్రస్తావించడం జరిగింది. హ౭్రజత్ హారిస్ బిన్ ఔస్ బిన్ మఅజ్ (రజి) కూడ ఆ హత్యలో పాల్గొనెను. ఆం హ౭్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఇస్లాంపై తీవ్రవాద ఆరోపణలు చేయువారు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా ఇవి సరైన ఆరోపణలు కావు.

ఇటువంటి కుట్రల నుండి అల్లాహ్ తఆలా ఇస్లాంను సదా రక్షించుగాక! గత సంఘటనల నుండి ముసల్మానులు గుణపాఠం నేర్చుకొనుటకు బదులు స్వయముగా ఉపద్రవాలను, విపత్తులను సృష్టిస్తున్నారు. ప్రభుత్వాలలో మరియు ముస్లిం దేశాలలో కూడ ఇదే స్థితి గలదు. కావున అల్లాహ్ తాలా ఇలాంటి కుట్రల నుండి ఇస్లాంను రక్షించుగాకా! ఇస్లాం పునరుజ్జీవనము కొరకు ఈ కాలములో వచ్చిన వ్యక్తిని విశ్వసించే అనుగ్రహము వీరికి లభించుగాక! (ఆమీన్).

**సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హ౭్రజత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 07 డిసంబర్ 2018 ( 07 ఫతహ్ 1397 హి.ష) తేదీన బైతుల్ ఫుతుహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُولُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

నేడు ప్రస్తావించబడుచున్న అనుచరులలో మొదటి పేరు హ౭్రజత్ ఉబైద్ బిన్ జైద్ అన్సారి గారిది. వారు బనూఅజ్లాన్ తెగకు చెందినవారు. బదర్, ఉహద్ యుద్ధములలో పాల్గొనిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి3, పుట 448, ఉబైదహ్ బిన్ జైద్, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990).

హ౭్రజత్ మఆజ్ బిన్ రిఫాఅ తమ తండ్రిచే ఇట్లు ఉల్లేఖించిరి. నేను నా సోదరుడు హ౭్రజత్ ఖల్లాద్ బిన్ రాఫితో కలిసి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట ఒక బక్కచిక్కన ఒంటెపై బదర్ వైపు బయలు దేరితిమి. మాతో పాటు ఉబైద్ బిన్ జైద్ కూడ యుండెను. రౌహ ప్రాంతము కంటే ముందున్న బరీద్ ప్రాంతమునకు మేము చేరుకోగానే మా ఒంటె కూర్చొనెను. ఈ సంఘటణ గతంలో కూడ ఇతర అనుచరుల ప్రస్తావనలో వివరించడం జరిగింది. మా ఒంటె కూర్చుండిపోయినది. మేము మదీనా చేరుకున్నచో దీనిని మేము బలిదానమిస్తామని ఓ అల్లాహ్! నీ కొరకు నేను ఒప్పుకొంటున్నాని నేను దుఆ చేసితిని. మేము అక్కడే వుండగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మా వద్దకు చేరుకొంటిరి. మీరిద్దరికి ఏమైనదని వారడిగిరి. మేము విషయమంతా తెలిపితిమి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మావద్ద నిలబడి వజూ (ప్రక్షాళనము) చేసుకొని మిగిలిన నీటిలో తమ నోటి ఉమ్మును కలిపిన తర్వాత వారి ఆదేశముతో మేము ఒంటె నోటిని తెరవగా వారు ఒంటె నోట్లో కొంత నీరు పోసి, దాని మెడపై, దాని భుజముపై. దాని ముకుతాడుపై, తోకపై కొంత నీటిని చల్లిరి. అనంతరం వారిట్లు దుఆ చేసిరి. ఓ అల్లాహ్! రాఫి, ఖల్లాద్‌ను దీనిపై స్వారి చేసి తీసుకెళ్ళుము. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వెళ్ళిపోగా మేము కూడ వారి వెనుక బయలు దేరితిమి. మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను మున్సిఫ్ ప్రాంతములో చేరుకొంటిమి. బృందములో మా ఒంటె అందరికంటే ముందుండెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మమ్ములను చూచి చిరునవ్వు నవ్విరి. మేము వెళుతు బదర్ ప్రాంతమునకు చేరుకుంటిమి. బదర్ నుండి తిరిగి వచ్చుచుండగా మా ఒంటె ముసల్ల ప్రాంతములో మరల కూర్చొనెను. అప్పుడు నా సోదరుడు దానిని బలిదానము చేసి దాని మాంసమును దానము చేసెను. ఈ సంఘటనలో హ౭్రజత్ ఉబైద్ బిన్ జైద్ అన్సారి కూడ పాల్గొనిరి. (అసదుల్ ఘాబా సంపుటి 2, పుట 181, మఅజ్ బిన్ రిఫాఅ(రజి), ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్, 2002)(ఇమ్తఅల్ అస్మా సంపుటి 1, పుట 93, బాబ్ ఖైరుల్ ఈర్, అల్లజి బరక్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1999)(కితాబుల్ మఘాజిలిల్ వాఖిది, సంపుటి1, పుట 39, బదరుల్ కితాల్, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2013).

మరో అనుచరులు జాహిర్ బిన్ హరాం అల్అష్జయీ. వీరు కూడ బద్రి అనుచరులే. వీరు అష్జఅ తెగకు చెందినవారు. బదర్ యుద్ధములో ఆంహ౭్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట పాల్గొనిరి. హ౭్రజత్ అనస్ బిన్ మాలిక్ రజి. ఇట్లు ఉల్లేఖించిరి. గ్రామీణులలో జాహిర్ నామము గల ఒక వ్యక్తి యుండెను. అతడు గ్రామముల నుండి ఆంహ౭్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు కానుకలు తీసుకొని వచ్చేవాడు. అతడు తిరిగి వెళ్ళే సమయమున ఆంహ౭్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ అతనికి చాలా ధన, సామాగ్రి ఇచ్చి పంపేవారు. జాహిర్ మా గ్రామీణ మిత్రుడు, మేము అతనికి పట్టణ మిత్రులమని ఆంహ౭్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనేవారు. ఆంహ౭్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని ఎంతో ప్రేమించేవారు. హ౭్రజత్ జాహిర్ ముఖము మామూలుగా యుండెను. ఒక రోజు హ౭్రజత్ జాహిర్ తన సామాగ్రి కొంత విక్రయించుచుండెను. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అతని వద్దకు వచ్చి, వెనుక నుండి అతణ్ణి హత్తుకొనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వెనుక నుండి వచ్చి అతని కనులు మూసిరని కూడ మరో కథనములో గలదు. హ౭్రజత్ జాహిర్ హుజూర్‌ను చూడలేక పోయిరి. ఎవరని వారడిగిరి? నన్ను వదిలిపెట్టుము అనిరి. ఆపై కొంచం తిరిగి చూడగా వారికి ఆంహ౭్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అని అర్థమైనది. జాహిర్ కొంచం తిరిగి చూడగా బహుశా కొద్ది కొద్దిగా కనిపించి ఉండవచ్చును, ఫలితముగా వారు ఆం హ౭్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గుర్తించి ఉండవచ్చును. వారు ఆం హ౭్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అని తెలువగానే జాహిర్ తమ వీపును నబీ కరీం

సల్లల్లాహు అలైహి వసల్లం చాతికి రుద్దడం మొదలు పెట్టిరి. ఆంహ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం హాస్యముగా ఈ బానిసను ఎవరు కొంటారని అనిరి. హ(జత్ జాహిర్ ఇట్లు వేడుకొనిరి. అలాంటప్పుడు మీరు నష్టపోతారు. నన్నెవరు కొనగలరు? బదులుగా నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అల్లాహ్ తఆలా దృష్టిలో నీది నష్టపూరిత వ్యాపారము కాదు. అల్లాహ్ తఆలా దృష్టిలో నీకు చాలా విలువ గలదు. (అసదుల్ ఘాబా సంపుటి2, పుట 98, ) (ఇస్తియాబ్ సంపుటి 2, పుట 509, జాహిర్ బిన్ హ(రామ్, దారుల్ జీల్ బెహ్రూత్, 1992) (అల్ షమాఇలుల్ ముహమ్మదియ్య లిత్తిర్మిజి పుట 143, బాబ్ మాజాఅ ఫి సిఫతి మజాఅ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అహయత్తరాసుల్ అరబి బెహ్రూత్ )

హ(జత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అనుహ్ కూడ నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ ప్రేమాభిమానాలను గూర్చి ఒకచోట ఈ విధముగా ప్రస్తావించారు. “ఒకసారి అనుకోకుండా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బయటికి వెళ్ళిరి. మార్గ మధ్యలో ఆ సమయంలో వారు అందవిహీనముగా, మండుటెండలో కొంత సామా(గ్రిని ఎత్తుకొని ఉన్న ఒక పేద అనుచరుడిని చూసిరి. వారి శరీరం చెమటతో తడిసి, దుమ్ము దూళి అంటుకొని ఉన్నది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిశబ్ధముగా వారి వెనుకకు చేరుకొని చిన్న పిల్లలు దాగుడు మూతలు ఆడుచున్నప్పుడు ఏ విధముగానైతే ఎదుటివారి కన్నులపై చేతులు పెట్టి నేనెవరినో చెప్పమని అడుగుతారో అదే విధముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మెల్లగా వారి కన్నులను తమ చేతులతో మూసివేసి నిలబడిరి. వారు ఆ మృదువైన చేతులను స్పర్శించి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అని నిర్ధారించుకున్న తరువాత తనకు హుజూర్ (స)పై గల అభిమానం వలన తన చెమట పూరిత దుస్తువులతోనే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను హత్తుకునే ప్రయత్నం చేశారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చిరునవ్వు చిందిస్తూ నా వద్ద ఒక బానిస గలడు ఇతనిని ఎవరైన కొనుగోలు చేయుదురా? అని ప్రశ్నించగా, వారు ఓ రసూలుల్లాహ్! ఈ ప్రపంచములో నన్ను ఎవరు కొనగలరు? అని విన్నవించిరి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అలా అనకుము, దేవుని దృష్టిలో నీకు చాలా విలువ గలదని సమాధానమిచ్చిరి. ” (సెహ్రే రూహాని, పుట 489, ప్రచురణ ఖాదియాన్ 2005)

మొత్తానికి వారు చిత్ర విచిత్రమైన ప్రేమాభిమానాల అనుగ్రహాలను పొందినారు.

ఆంహ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సందర్భమున ఇట్లనిరి. ప్రతి నగరవాసికి ఒక గ్రామీణ మిత్రుడుండును. ముహమ్మద్ కుటుంబమునకు గ్రామీణ మిత్రుడు జాహిర్ బిన్ హరామ్ గలడు. జాహిర్ బిన్ హరామ్ అనంతరం కూఫా వలసపోయిరి. (ఇస్తియాబు సంపుటి 2, పుట 509, జాహిర్ బిన్ అల్ హరామ్(రజి) ప్రచురణ దారుల్ జీల్ బెహ్రూత్ 1992)

ప్రస్తావించనున్న మరో అనుచరుని పేరు హ(జత్ జైద్ బిన్ ఖత్తాబ్. వీరు హ(జత్ ఉమర్ పెద్ద సోదరులు. హ(జత్ ఉమర్ ఇస్లాం స్వీకరించకముందే వీరు ఇస్లాం స్వీకరించిరి. వీరు ఆరంభములోనే హి(జత్ చేసిరి. బదర్, ఉహద్, ఖందక్, హుదైబియా, బైఅతె రిజ్వాన్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరిని హ(జత్ ముయిన్ బిన్ అదీకి సోదరులుగా చేసిరి. వీరిద్దరు అనుచరులు యమామ యుద్ధములో అమరులైరి. (అత్తబుకాతుల్ కు(బ్రా సంపుటి 3, పుట 288, జైద్ బిన్‌ఖత్తాబ్, (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990) (ఇస్తియాబ్ సంపుటి 2, పుట 550, జైద్ బిన్ ఖత్తాబ్ (రజి) ప్రచురణ దారుల్ జీల్ బెహ్రూత్ 1992)

హ(జత్ ఉమర్ ప్రమాణము చేయించి నా రక్షక కవచం ధరించమని ఉహద్ యుద్ధము రోజున హ(జత్ జైద్‌కు ఇచ్చిరి. హ(జత్ జైద్ కొంత సమయము వరకు రక్షక కవచం ధరించి అనంతరం విప్పి వేసిరి. హ(జత్ ఉమర్ రక్షక కవచం విప్పి వేయుటకు కారణం అడగగా ఏ షహాదత్‌ను మీరు ఆశించుచున్నారో దానిని నేను కూడ ఆశించుచున్నాననిరి. ఇలా ఇద్దరు రక్షక కవచం విప్పి వేసిరి. (అత్తబుకాతుల్ కు(బ్రా సంపుటి 3, పుట 289, జైద్ బిన్‌ఖత్తాబ్, (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

హ(జత్ జైద్ బిన్ ఖత్తాబ్ ఇట్లు ఉల్లేఖించిరి. హజ్జతుల్ విదా సందర్భమున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. తమ బానిసలతో మంచిగా వ్యవహరించగలరు. తమ బానిసలతో మంచిగా వ్యవహరించగలరు. మీరు భుజించినదే వారికి వడ్డించుము. మీరు ధరించినదే వారికి ధరింపజేయుము. మీరు క్షమించలేని పొరపాటు వారితో జరిగినచో ఓ దైవ దాసులారా! వారిని వి(క్రయించగలరు. కాని వారిని శిక్షించకుము. యమామ యుద్ధములో ముస్లిములు మైదానములో నిలబడలేక పోయినప్పుడు హ(జత్ జైద్ బిన్ ఖత్తాబ్ గట్టిగా ఇట్లు దుఆ చేయుచుండిరి. ఓ అల్లాహ్! నా సహచరులు పారిపోయినందున నేను నీతో క్షమాపణ కోరుచున్నాను. ముసైలమ కజ్జాబ్, ముహ్కమ్ బిన్ తుఫైల్ చేసిన పనితో నాకెలాంటి సంబంధము లేదని వేడుకుంటున్నాను. అనంతరం వారు పతాకమును గట్టిగా పట్టుకొని శత్రువు సైన్యములో దూసుకెళ్ళి అమరులయ్యేంత వరకు తమ ఖడ్గముతో మహిమలు చూపడం మొదలు పెట్టిరి. (అత్తబుకాతుల్ కు(బ్రా సంపుటి 3, పుట 288, జైద్ బిన్‌ఖత్తాబ్, (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

హ(జత్ జైద్ అమరులైనప్పుడు హ(జత్ ఉమర్ ఇట్లనిరి. అల్లాహ్ జైద్‌ను కరుణించుగాక! నా అన్న రెండు పుణ్యములను నాకంటే ముందే పొందెను. అనగా ఇస్లాం స్వీకరించుటలో, నాకన్న ముందే వారు ఇస్లాంను స్వీకరించిరి. నాకన్న ముందే వారు అమరత్వము పొందిరి. (అల్ అసాబ ఫిత్తమిజి స్సహాబ, అల్ ఇబ్నే హజర్ ఉస్కలాని సంపుటి 4, పుట 500, జికర్ జైద్ బిన్ ఖత్తాబ్)

మరో కథనములో ఇట్లు గలదు. ముతిమ్మిమ్ బిన్ నువైరహ్ తన సోదరుడైన మాలిక్ బిన్ నువైరహ్ గురించి శోక పద్యములు చెప్పగా విని హ(జత్ ఉమర్ ఇట్లనిరి. నేను నీ వలె మంచి పద్యము చెప్పగలిగినచో నా సోదరుడైన జైద్ స్మారకార్థం నీ సోదరుని కొరకు నీవు చెప్పిన ఇటువంటి పద్యమే చెప్పేవాడిని. బదులుగా ముతిమ్మిమ్ బిన్ నువైరహ్ ఇట్లనెను. మీ సోదురుడు మృతి చెందిన విధముగా నా సోదరుడు మృతి చెంది వుంటే నేనెన్నడు బాధ పడేవాడిని కాదు. అందుకు హ(జత్ ఉమర్ (రజి) నీవు ఓదార్చినట్లు నన్ను నేటి వరకు ఎవరు ఓదార్చలేదని సమాధానమిచ్చిరి. (ఇస్తియాబ్ సంపుటి2, పుట 553, జైద్ బిన్ ఖత్తాబ్ (రజి) ప్రచురణ దారుల్ జీల్ బెహ్రూత్ 1992).

ఈ సంఘటన గురించి మరో కథనములో మరింత వివరణ గలదు. నీకు నీ సోదరుని పట్ల ఎంత దుఃఖము గలదని హ(జత్ ముతిమ్మిమ్ బిన్ నువైరహ్‌ను హ(జత్ ఉమర్ అడిగిరి. అందుకు వారు తన ఒక కంటిని చూపుచు నా ఈ కన్ను ఇదే దుఃఖముతో పనికిరాకుండా పోయినది. నా మంచి కన్నుతో కూడ నేను ఎంతగా రోధించినాననగా మంచి కన్నును ఓదార్చుటకు వృథా అయిన కన్ను కూడ కన్నీరు కార్చెను. అందుకు హ(జత్ ఉమర్ (రజి) మృతి చెందిన వ్యక్తి గురించి ఇంత దుఃఖమును బహుశా ఎవరు చూపలేదు కావచ్చునని తెల్పిరి. అనంతరం హ(జత్ ఉమర్ మరల ఇట్లనిరి. జైద్ బిన్ ఖత్తాబ్‌ను అల్లాహ్ తఆలా కరుణించుగాక! నేను పద్యము చెప్పగలిగినచో నీవు నీ సోదరుని గురించి రోధించినట్లే నేను కూడ తప్పక రోధించేవాడిని. బదులుగా హ(జత్ ముతిమ్మిమ్ ఇట్లనిరి. ఓ అమీరుల్ ముమినీన్! యమామ యుద్ధములో మీ సోదరుడు అమరులైనట్లే నా సోదరుడు కూడ అమరుడైయుండినచో నేనెన్నడు అతని గురించి రోధించేవాడిని కాదు. ఈ విషయము వారికి చాలా నచ్చినందున వారు తమ సోదరుని పట్ల సంతృప్తి చెందిరి. హ(జత్ ఉమర్‌నకు తన సోదరుని మృతి పట్ల చాలా దుఃఖముండెను. మంచి సువాసన గల గాలి వీచినప్పుడు నా సోదరుడైన జైద్ సువాసన వచ్చుచున్నదని హ(జత్ ఉమర్ అనేవారు. (అత్తబుకాతుల్ కు(బ్రా సంపుటి 3, పుట 289, జైద్ బిన్‌ఖత్తాబ్, (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

ముసల్మా కజ్జాబ్ అనుచరులలో ఒకరైన రజ్జాల్ బిన్ ఉన్‌ఫూత్ హ(జత్ జైద్ బిన్ కత్తాబ్ చేతిలోనే హతమయ్యేను. ఒక కథనములో రజ్జాల్ బిన్ ఉన్‌ఫూత్ పేరు నహాల్ అని కూడ గలదు. ఈ వ్యక్తి ముందుగా ఇస్లాంను స్వీకరించెను, ప్రస్థానం చేసెను. ఆ తరువాత ఖుర్ఆన్‌ను కంఠస్తం చేసెను. తరువాత కాలంలో ముసల్మా కజ్జాబ్ అనుచరులలో కలిసినాడు. (అందుకే ఎల్లప్పుడు అంతిమ క్షణాలు మంచిని కూడి ఉండాలని దుఆ చేయాలి). నిన్ను ప్రవక్తృత్వంతో భాగసామ్యుడిని చేసుకున్నారని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా నేను విన్నానని


**ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

**“క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము.” (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)**

**దుఆ ఆశించువారు**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

అతడు ముసల్మా కజ్జాబ్‌కు తెలిపెను. ఈ అంశం బనూ హనీఫా కొరకు ఒక పెద్ద విపత్తుగా ఏర్పడింది. హ్రజత్ అబూ హురైర (రజి) ఇలా ఉల్లేఖించెను. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద ఒక బృంద సభ్యులతో కలసి కూర్చున్నాను. మాతో పాటు రజ్జాల్ బిన్ ఉన్‌పూత్ కూడ వచ్చెను. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. మీలో ఒక వ్యక్తి గలడు, అతని భౌతికాయం ఉహద్ పర్వతపు సమానంగా అగ్నిలో ఉండును. అనగా అతడు నరకంలో పడవేయబడును. అతడు ఒక జాతిని మార్గభ్రష్టత్వం పట్టించును. కొంత సమయంలోనే నేను మరియు రజ్జాల్ బిన్ ఉన్‌పూత్ మిగిలి యుంటిమి. ఈ విషయమై నేను ఎప్పుడు భయపడేవాడిని. చివరికి రజ్జాల్ ముసల్మా కజ్జాబ్‌తో కలసిపోయెను. ఆపై అతని ప్రవక్తృత్వానికి సాక్షమునిచ్చెను. ఈ రజ్జాల్ బిన్ ఉన్‌పూత్‌యే యమామ యుద్ధంలో హతమయ్యేను. హ్రజత్ జైద్ బిన్ ఖత్తాబ్‌యే అతనిని హతమార్చేను. (ఇస్తియాబ్ సంపుటి2, పుట 551–552, జైద్ బిన్ ఖత్తాబ్ (రజి) ప్రచురణ దారుల్ జీల్ బెహ్‌రూత్ 1992).

హ్రజత్ జైద్ బిన్ ఖత్తాబ్‌ను అబూమర్యమ్ అల్‌హనఫీ షహీద్ చేసెను. అబూమర్యమ్ ఇస్లాం స్వీకరించిన తర్వాత ఒక సారి హ్రజత్ ఉమర్ అతనితో నీవే జైద్‌ను షహీద్ చేసినావా అని అడిగిరి. అతడు హ్రజత్ ఉమర్‌తో ఇట్లనెను. ఓ అమీరుల్ మొమినీన్! నా చేతులతో అల్లాహ్ తఆలా హ్రజత్ జైద్‌కు గౌరవము ప్రసాదించెను. వారి చేతులతో నన్ను అవమానపర్చలేదు. నీ దృష్టిలో యమామ యుద్ధములో ముస్లిములు మీ వ్యక్తులనెందరిని హతమార్చి యుండవచ్చునని హ్రజత్ ఉమర్ అబూమర్యమ్‌ను అడిగిరి. అందుకు 14 వందల కంటే ఎక్కువ కావచ్చునని అబూమర్యమ్ సమాధానమిచ్చెను. వీరందరు దుర్మరణం పొందినారా అని హ్రజత్ ఉమర్ ప్రశ్నించిరి. అందుకు అబూమర్యమ్ ఇట్లనెను. తన ప్రవక్త, ముస్లిముల కొరకు ఇష్టపడిన ధర్మము పట్ల ఆకర్షితుడనై, స్వీకరించేంత వరకు నన్ను బ్రతికించిన అల్లాహ్ తఆలాకే సకల సంకీర్తనములు. అబూమర్యమ్ మాటలతో హ్రజత్ ఉమర్ చాలా సంతోషపడిరి. తర్వాత అబూమర్యమ్ బస్రాకు న్యాయమూర్తిగా కూడ నియమించబడిరి. (అల్ ఇస్తియాబ్ ఫిల్ మఅరుఫతు స్సహాబ సంపుటి2, పుట 121, జైద్ బిన్ ఖత్తాబ్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002). (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 288–289, జైద్ బిన్ ఖత్తాబ్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990).

ఇప్పుడు ప్రస్తావించబడుచున్న అనుచరుల పేరు హ్రజత్ ఉబాదహ్ బిన్ ఖష్‌ఖాష్. హ్రజత్ ఉబాదహ్ బిన్ ఖష్‌ఖాష్ పేరును వాఖ్ది ఉబాదహ్ బిన్ హస్‌హస్ అని పేర్కొనెను. కాని ఇబ్నే మందా మాత్రం ఉబాదహ్ బిన్ ఖష్ ఖష్ అంబరి అని పేర్కొనెను. మొత్తానికి వీరు బిల్లి తెగకు చెందినవారు. హ్రజత్ ముజ్‌జర్ బిన్ జియాద్ వీరి చిన్నాన కుమారులు. వీరి తల్లి గారి ప్రకారం కూడ వారు సోదరులగుదురు. వీరు బనూ సాలింకు మిత్రపక్షకులు. (అసదుల్‌ఘాబా సంపుటి 3, పుట 53, ఉబాదహ్ బిన్ ఖష్ ఖష్ (రజి).)

హ్రజత్ ఉబాదహ్ బిన్ ఖష్‌ఖాష్ బదర్ యుద్ధములో పాల్గొనిరి. వారు ఖైస్ బిన్ సాయిబ్‌ను బదర్ యుద్ధములో బంధించిరి. ఉహద్ యుద్ధములో హ్రజత్ ఉబాదహ్ బిన్ ఖష్‌ఖాష్ అమరులైరి. వారిని హ్రజత్ నుమాన్ బిన్ మాలిక్, హ్రజత్ ముజ్‌జర్ బిన్ జియాద్‌తో పాటు ఒకే సమాధిలో పెట్టిరి. (అసదుల్‌ఘాబా సంపుటి 3, పుట 157, ఉబాదహ్ బిన్ ఖష్ ఖష్ (రజి). ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)(అసదుల్‌ఘాబా సంపుటి 3, పుట 513, ఉబాదహ్ బిన్ హస్ హస్(రజి). ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)

మరో అనుచరులు హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ జద్ద్. వారి తండ్రి పేరు జద్ద్ బిన్ ఖైస్. వారి బిరుదు అబూవహబ్ కాగా అన్సార్ తెగ అయిన బనూ సల్మ తెగకు చెందినవారు. తల్లి తరపున హ్రజత్ మఆజ్ బిన్ జబల్ వారి సోదరులు. హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ జద్ద్ బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. (అసదుల్‌ఘాబా సంపుటి 3, పుట 196, అబ్దుల్లాహ్ బిన్ జద్ద్ (రజి). ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003) (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 430, అబ్దుల్లాహ్‌బిన్ బిద్ద్ (రజి). ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003).

తబూఖ్ యుద్ధ సమయంలో ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ జిద్ద్ గారి తండ్రి అబూ వహ్హాబ్‌తో ఇట్లనిరి. నీవు ఈ సంవత్సరం మాతో యుద్ధమునకు బయలు దేరగలవా?. అందుకు అబూ వహ్హాబ్ ఇట్లు సమాధానమిచ్చిరి. నేను వెళ్ళలేను కావున మీరు నాకు అనుమతినివ్వండి, కాని పరీక్షించకండి. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద వారు ఈ సాకును చూపిరి. విచిత్రమైన సాకు అది. మహిళలంటే నాకు చాలా ఇష్టమని నా జాతి వారికి తెలుసు, ఒకవేళ నేను బనూ అస్ఫర్ మహిళలను అనగా రోమ్ మహిళలను చూసినచో నన్ను నేను అదుపు చేసుకోలేనని సాకు చూపెను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని లెక్కచేయకుండా వదిలివేస్తూ, మంచిది, సాకు బాగానే ఉన్నది, నీవు యుద్ధానికి వెళ్ళకుండుటయే మంచిది. కావున ఇంటివద్దే ఉండమని అనుమతినిచ్చిరి. ఈ విషయం హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ బిద్ద్‌కు తెలియగా వెంటనే వారు తమ తండ్రి వద్దకు వచ్చి నీవు రసూలుల్లాహ్ సల్లల్లాహ్ అలైహి వసల్లం సూచనను ఎందుకు తిరస్కరించావని తగాద పడెను. దేవుని ప్రమాణం. బనూ సల్మా తెగలో అందరి కన్న ఎక్కువ ధనికులు మీరే, నేడు అవకాశం లభించింది కావున అవకాశంను సద్వినియోగం చేసుకొనుము. స్వయముగా యుద్ధంలో పాల్గొనరు, చివరికి ఇతరులకు ప్రయాణ సౌకర్యాన్ని కూడ కల్పించవు అని మొర పెట్టుకొనెను. అందుకు వారి తండ్రి ఓనా కుమారుడా! ఇప్పుడు కుమారుడి ముందు సాకును చెబుతున్నాడు. ఇదే సత్యం. కుమారా! ఇంతటి ఎండలో, ఇంతటి ఇబ్బందితో నేనెందుకు బనూ అస్ఫర్ వైపు వెళ్ళాలి?. దేవుని ప్రమాణం! నేను హుజ్బాలో అనగా బనూ సల్మాకు చెందిన వారి గృహాలు ఉన్న ప్రాంతం) ఉన్న నా ఇంట్లో కూడ భయంతోనే ఉన్నాను. నాకు ఎలాంటి రక్షణ లేదు. రోమ్ సైన్యం పట్ల చాలా భయాన్ని కల్గి ఉన్నారు. ఇతడు పిరికివాడు. నేను వారికి ఎదురు వెళ్ళాలా?. నేను వారితో యుద్ధం చేయాలా?. ఓ కుమారుడా! దేవుని ప్రమాణం! మారుతన్న కాలంను గూర్చి నాకు చాలా అనుభవం గలదు. పరిస్థితులు ఎలా ఉంటాయో నాకు తెలుసు. ఈ రోజు ఒక విధముగా ఉంటాయి, మరుసటి రోజు ఒక విధముగా ఉంటాయి. అతని మాటలు విని హ్రజత్ అబ్దుల్లాహ్ తన తండ్రితో కఠినముగా వ్యవహరించెను. మరల ఇట్లనెను. దేవుని సాక్షిగా తెల్పుచున్నాను. నీలో దాంబికము గలదు. నీ గురించి అల్లాహ్ తాలా తప్పకుండా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ఖుర్‌ఆన్ సూక్తులను అవతరింప జేయును. వాటిని అందరు పఠించెదరు, నీవు దాంబికుడివని అల్లాహ్ తప్పకుండా బహిర్గతం చేయును. అందుకు హ్రజత్ అబ్దుల్లాహ్ తండ్రి తన కాలికి ఉన్న చెప్పులను తీసి అబ్దుల్లాహ్ ముఖంపై కోపంతో విసిరెను. అబ్దుల్లాహ్ అక్కడి నుండి వెళ్ళిపోయెను. తన తండ్రితో ఆ తరువాత సంభాషించడం మానివేసెను. (కితాబుల్ మఘాజి లిల్ వాఖ్ది, సంపుటి 2, పుట 381, తబూఖ్ యుద్ధం, దారుల్‌కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2004) (వఫా ఇల్ వఫా సంపుటి 4, పుట 67, ప్రచురణ మక్తబతుల్ హఖానియా పేషావర్).

హ్రజత్ అబ్దుల్లాహ్ తండ్రి గారైన జద్దా బిన్ ఖైస్ దాంబికులని భావించినట్లుగా ఉసదుల్ ఘాబాలో వ్రాయడం జరిగింది. వీరు హుదేబియాలో పాల్గొనప్పటికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బైఅత్ తీసుకున్న సమయంలో బైఅత్ కూడ చేయలేదు. ఆ తరువాత వీరు పాశ్చాత్తాపం చెందినట్లు చెప్పుకోవడం జరిగింది. హ్రజత్ ఉస్మాన్ (రజి) ఖిలాఫత్ కాలంలో వీరు మరణించిరి. (ఉసదుల్ ఘాబా సంపుటి 1, పుట 521, జద్దా బిన్ ఖైస్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003).

మరో అనుచరులు హ్రజత్ హారిస్ బిన్ ఔస్ బిన్ మఆజ్ గలరు. ఔస్ తెగ నాయకులు హ్రజత్ సాద్ బిన్ మఆజ్ సోదరుని కుమారులు. బదర్, ఉహద్ యుద్ధములలో పాల్గొనిరి. వీరు 28 సం॥ల వయసులో ఉహద్ యుద్ధములో అమరులైనారని వీరి గురించి కథనము గలదు. కాని మరో కథనము ప్రకారము వారు ఉహద్ యుద్ధములో అమరులు కాలేదు. ఈ క్రమంలోనే హ్రజత్ ఆయిషా (రజి) ఇలా ఉల్లేఖించిరి. ఖండఖ్ యుద్ధం తరువాత నేను ప్రజల అడుగులను అనుసరించాను. నేను నా వెనకాల నేల చప్పుడు విన్నాను. వెనుదిరిగి చూడగా హ్రజత్ సఅద్ బిన్ మాఅజ్ కనిపించిరి. ఆ సమయంలో వారి సోదరుని కుమారుడు హారిస్ బిన్ ఔస్ కూడ వారి వెంట ఢాలును పట్టుకొని ఉండిరి. ఈ కథనము ద్వారా తెలియునదేమనగా వారు ఉహద్ యుద్ధం తరువాత కూడ సజీవంగానే ఉన్నారు. (ఉసదుల్ ఘాబా సంపుటి 1, పుట 589, హారిస్ బిన్ ఔస్ బిన్ మాఅజ్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003). (మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 8, పుట 256, హదీస్ హ్రజత్ ఆయిషా (రజి) ప్రచురణ ఆలముల్ కుతుబ్ బెహ్‌రూత్ 1998).

కాబ్ బిన్ అష్రఫ్‌ను హతమార్చిన బృందములో హ్రజత్ హారిస్ కూడ

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None

మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

**ఇమామ్ వాఖ్యములు**

**"ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును"**
**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344)**

**దుఆ ఆశించువారు: ముహమ్మద్ నజీర్ అహ్మద్, అమీర్ జిల్లా వరంగల్ (తెలంగాణ)**

వుండిరని కూడ హారిస్‌ను గూర్చి చెప్పుకొంటారు. ఈ దాడి చేయబడినప్పుడు వారి కాలికి గాయమై రక్తము ప్రవహించుచుండెను. అనుచరులు వెంటనే వారిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు తీసుకొని వచ్చిరి.

(సహి బుఖారి, కితాబుల్ మఘాజి, బాబ్ ఖతల్ కాబ్ బిన్ అష్రఫ్, హదీస్ 4037) (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 334, ఇబ్ను అఖీహుమల్ హారిస్ బిన్ ఔస్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990).

మదీనాకు చెందిన యూద నాయకులలో కాఅబ్ బిన్ అష్రఫ్ ఒకరు, ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో చేసిన ఒప్పందములో కూడ ఇతడు పాల్గొన్నాడు. ఒప్పందం చేసుకున్న తరువాత కూడ అతడు అల్లరులు సృష్టించుటకు ప్రయత్నించెను. అందుకని అతనిని హతమార్చుమని ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. మొత్తానికి ఆ సమయంలో హారిస్ కాలికి గాయమైనది. ఈ సంఘటనను గూర్చిన వివరణ ఉమ్దతుల్ ఖారిలో ఈ విధముగా గలదు. ముహమ్మద్ బిన్ ముసల్మా తన మిత్రులతో కలసి కాఅబ్ బిన్ అష్రఫ్‌పై దాడి చేసి అతనిని హతమార్చిరి. ఆ సమయంలో తమ సహచరుల ఖడ్గ కోణము తగిలి హారిస్ గాయపడిరి. అనగా తన మిత్రుల ఖడ్గపు అంచు తగిలినందునే వీరు గాయపడ్డారు. కనుక వారి మిత్రులు వారిని తీసుకొని వేగంగా మదీనా చేరుకొనిరి. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకోగా హ్రజత్ హారిస్ బిన్ ఔస్ గాయానికి ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ నోటి ఉమ్మినీరును అంటించిరి. తద్వారా వారికి మరెప్పుడు బాధ కలుగలేదు. (ఉమ్దతుల్ ఖారి సంపుటి 17, పుట 179, కితాబుల్ మఘాజి బాబ్ ఖతల్ కాఅబ్ బిన్ అష్రఫ్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001).

కాఅబ్ బిన్ అష్రఫ్‌ను ఎందుకు హతమార్చవలసి వచ్చినదనే విషయాన్ని గతంలో నేను కొంత వరకు ప్రస్తావించాను. కాని ఈ సంఘటనను వివరించుచు హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు వ్రాసిన విషయమును నేను ఇక్కడ తెలుపుచున్నాను. కొన్ని విషయాలు గతంలో చెప్పినట్లే గలవు. కాఅబ్ ధార్మికముగా యూదుడు, కాని యూద వంశానికి చెందినవాడు కాదు, అరబ్ వంశానికి చెందినవాడే. అతని తండ్రి అష్రఫ్ బనూ నబ్‌హాన్ తెగకు చెందిన చురుకైనా, ఉల్లాసవంతుడైనా వ్యక్తి. అతడు మదీనా చేరుకొని బనూ నజీర్ తెగవారితో అనుబంధమును పెంచుకొని తరువాత కాలంలో వారి మిత్రపక్షంగానే ఉండెను. చివరికి అతడు ఎంతటి కీర్తి ప్రతిష్టలను సాధించినాడనగా, బనూ నజీర్ తెగకు చెందిన ముఖ్య నాయకుడైన అబూ రాఫిఅ బిన్ అబిల్ హుఖైఖ్ తన కుమార్తెనిచ్చి వివాహం జరిపించెను. ఆ యువతి ద్వారానే కాఅబ్ జన్మించెను. ఇతడు కూడ పెరిగి పెద్దవాడై తన తండ్రి కన్న ఎక్కువ కీర్తి ప్రతిష్టలను సంపాధించుకున్నాడు. ఫలితముగా అరబ్ యూదులందరు అతణ్ణి తమ నాయకునిగా భావించేవారు. కాఅబ్ ఆకర్షనీయమైన రూపురేఖలతో పాటు వాక్కు చాతుర్యం గలవాడు. చాలా బాగా ఉపన్యసించేవాడు, చాలా ముచ్చటగా మాట్లాడేవాడు. కవి కూడ, ఎంతో సంపన్నుడు. తమ ధార్మిక పండితులను, ప్రభావ శీలురులను తన ధన ఎరను చూపి తన ఆధినంలో ఉంచుకునేవాడు. కాని ప్రవర్తనల పరంగా అతడు మహా దుష్టుడు. మోసాలు, కుట్రలు పన్నుటలో అతడు దిట్ట.

ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా ప్రస్థానము చేసినప్పుడు ఇతర యూదుల నాయకులతో కలిసి కాఅబ్ కూడ ఆయా ఒప్పందములో పాల్గొనెను. దీనిని చాలా వివరముగా వారు(రజి) వ్రాసినారు. కొన్ని చోట్ల నుండి నేను ముఖ్యమైన విషయాలను వివరించెదను. మొత్తానికి ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు యూద నాయకులు చేసుకున్న ఒప్పందములో అనగా మిత్రులుగా ఉ ండడం, శాంతి సామరస్యాలను ఏర్పాటు చేయడం, కలసి మెలసి ఇతరులను ఎదుర్కొవడం వంటి ఒప్పందాలలో ఇతడు పాల్గొనెను. కాని లోలోపల కాబ్ హృదయములో ముస్లిములకు వ్యతిరేకంగా కోపము, శత్రుత్వము రాజుకొనెను. ఒప్పందం చేసుకున్నప్పటికి మనస్సులో మాత్రం ద్వేషం, కుట్రలు కుతంత్రాలు గలవు. వాటి వేడిలో అతడు మండుతూనే ఉన్నాడు. తనలోఉన్న ద్వేషం వలన అసూయ వలన లోలోపల ఇస్లాంకు మరియు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు వ్యతిరేకముగా కార్యకలాపాలకు పాల్పడసాగెను. మరల ఇట్లు వ్రాసిరి. కాఅబ్ యూద పండితులకు ప్రతి సంవత్సరం కానుకలను ఇచ్చేవాడు. ఈ సంవత్సరము ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు చేరుకున్న తరువాత ఆ యూదులు తమ కానుకలను తీసుకొనుటకు కాఅబ్ వద్దకు వెళ్ళగా అతడు మాటల్లోనే ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి చర్చించెను. ఆపై మీ ధార్మిక గ్రంథాల దృష్ట్య ఈ వ్యక్తి సత్యవంతుడా? అసత్యుడా? అని వారిని అభిప్రాయము చెప్పమని అడిగెను. అందుకు వారు చూసినచో వాగ్దానం చేయబడిన ప్రవక్త వీరేనని సంకేతములు చూచిస్తున్నాయని తెల్పిరి. ఆ సమాధానంతో కాఅబ్ తనలోఉన్నటు వంటి ద్వేషం, అసూయ వలన కోపంను ప్రదర్శించెను. వారిని దూషించెను. వారికి ఇచ్చే కానుకలు, బహుమానాలు వారికి ఇవ్వకుండానే పంపివేసెను. యూద పండితులు జీతభత్యంలు లేకపోవడంతో కొన్ని రోజుల తరువాత మరల వారు కాఅబ్ వద్దకు చేరుకొని ఇట్లనిరి. సంకేతములను అర్థం చేసుకోవడంలో మాకు పొరపాటు జరిగింది. మేము క్షుణ్ణముగా పరిశీలించి చూడగా వాగ్దానం చేయబడిన ప్రవక్త సంకేతములు ముహమ్మద్ ప్రవక్తలో కనిపించడం లేవని విన్నవించుకొనిరి.

ఆ సమాధానంతో కాఅబ్ ఉద్దేశం పూర్తి అయినది. కావున సంతోషించి వారికి కానుకలను, బహుమానాలను ఇచ్చి సాగనంపెను. పండితులు పని కూడ పూర్తి అయినది. మొత్తానికి ఇదొక ధార్మిక వ్యతిరేకత. హ్రజత్ మియాం బషీర్ అహ్మద్ గారు నిజాన్ని వ్రాసారు. ఇది కేవలం ధార్మిక వ్యతిరేకతయే. వాస్తవానికి ధార్మిక వ్యతిరేకత వలన ఒకరు శిక్షించబడరు. కావున కాఅబ్ కూడ ఈ ఆరోపణల క్రింది రాలేడు. నిజం ఏమనగా కాఅబ్ తరువాత కాలంలో వ్యతిరేకతను చాలా తీవ్ర రూపం దాల్చునట్లు చేసుకొనెను. చివరికి అతడు బదర్ యుద్ధము అనంతరం అతడు తీవ్ర కుట్ర, మోసపూరిత పద్ధతిని అనుసరించెను. ముసల్మానుల కొరకు చాలా క్లిష్ట పరిస్థితులను ఏర్పాటు చేయుటకు ప్రయత్నించెను. ముందుగా కాఅబ్ ముసల్మానుల చూసి ఇది ఒక ఉత్సాహం మాత్రమే కొన్ని రోజులు ఉంటుంది ఆ తరవాత అంతమవుతుందని భావించెను. ఫలితముగా మరల వీరు తమ పూర్వపు ధర్మము వైపు మరలి వచ్చెదరని భావించెను. కాని బదర్ యుద్ధములో ఊహించని విధముగా విజయం చేకూరడం, ఖురైష్‌కు చెందిన పెద్ద పెద్ద నాయకులు హతమార్చబడడంను చూసి అతనిలో ఆందోళన మొదలైనది. అందుకని అతడు ఇస్లాంను పూర్తిగా నాశనం చేయుటకు, అంతమొందించుటకు కుయుక్తులు ప్రారంభించెను. అతని మనస్సులో గల ఈర్ష్య ద్వేషాలను ముందుగా బదర్ సమయంలో వెల్లబుచ్చెను. మక్కా అవిశ్వాస నాయకులపై విజయం లభించిందని ప్రజలు ఆనందిస్తుండగా అది అసత్యమని, తప్పుడు ప్రచారమని హేళన చేసెను. కాని ఈ వార్తయే నిజమని తెలిసినప్పుడు అతడి ద్వేషం, ఈర్ష్య ఇంకా పెరిపోయాయి. బదర్ విజయం తరువాత ముసల్మానులందరు ఆనందముతో మదీనా చేరుకున్నాక ఇతడు మక్కా వైపు ప్రయాణం చేసెను. అక్కడికి వెళ్ళి తన నోటి దురుసు, పద్యముతో చాకచక్యంగా ఖురైషీయుల హృదయములలో ముస్లిములతో ప్రతీకారము తీసుకోవాలని పురిగొల్పెను. వారి హృదయాలను ప్రతీకారం తీర్చుకోవాలనే ఆకాంక్షతో నింపివేసెను. ముసల్మానులను అంతమొందించాలనే కనుమరుగు కాని విద్వేషంను వారిలో నింపెను. కాఅబ్ పురిగొల్పుల వలన ప్రతికారం తీర్చుకోవాలనే రక్కసి వారిలో అధికమైనది. వేగమైంది. వారిలో ఉరుకులు, పరుగులు మొదలైయ్యాయి, వారందరిని ఖాన కాబా ప్రాంగణంలోకి తీసుకెళ్ళి ఖాన కాబా పరదాను వారి చేతులలో పెట్టి ఇస్లాం ధర్మమమును, దాని స్థాపకుడు హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను అంతం చేయనంత వరకు, ప్రపంచములో దాని మూలలు లేకుండా చేయనంత వరకు విశ్రాంతి తీసుకోమని ప్రతిజ్ఞలు చేయించాడు. అతని ఈ పనుల వలన మక్కా ప్రజలలో అగ్గి రాజేసుకుంది. పనిలో పనిగా అతడు ఇతర తెగలను కూడ ముస్లిములకు విరుద్ధంగా రెచ్చగొట్టెను. అశ్లీల పద్ధతిలో ముస్లిం మహిళల గురించి పద్యములు వ్రాసి వినిపించెను. తుదకు ప్రవక్త కుటుంబ మహిళలపై కూడ తన పద్యములలో అతి ఘోరంగా అవమానకర విమర్శలు సంధించెను. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను హతమార్చుటకు సైతం కుట్రలు పన్నెను. ఏదో ఒక ఆహ్వానం మేరకు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను తమ గృహమునకు పిలిపించి కొంత మంది యూదుల నవయువకులతో హుజూర్ (స)ను హత్య చేయించాలని కూడ ప్రన్నాగం చేశాడు. కాని అల్లాహ్ తాలా అనుగ్రహము వలన ఏదో విధముగా ఈ విషయము సమయాని కంటే ముందే తెలిసింది. అతని ఈ పన్నాగం బెడిసికొట్టింది.

పరిస్థితి ఎంతో దిగజారిపోయెను. వాగ్దాన భంగము, యుద్ధ ప్రేరేపణ, మోసము, అశ్లీల పద్యములు, హత్యా కుట్రలకు పాల్పడినట్లు కాబ్ గురించి ఋజువైనందున ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనకు అధ్యక్షులు, ఉ న్నత పరిపాలకుల స్థాయిలో కాబ్ బిన్ అష్రఫ్‌ను అతని నేరాల వలన హతమార్చాలని నిర్ణయించిరి. అతణ్ణి రహస్యముగా హతమార్చాలని తమ అనుచరులకు చెప్పిరి. కాని ఆ సమయంలో కాఅబ్ చేస్తున్న అల్లరుల మదీనా పరిస్థితులు ఎలా మారాయనగా ప్రకటణ పూర్వకంగా అతనిని హత్య చేసినచో చాలా భయంకనమైన పరిస్థితులు ఏర్పడేవి. మదీనాలో పరస్పరం యుద్ధాలు ప్రారంభమయ్యేవి. ఎన్ని రోజుల వరకు ఈ రక్తపు ప్రతికారము కొనసాగునో అంచనా కూడ వేయలేని స్థితి. అందుకోసమే ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అట్టి యుద్ధాల నుండి, అల్లరుల నుండి, గొడవల నుండి ప్రజలను కాపాడుటకు రహస్యముగా కాఅబ్‌ను హత్యచేయాలని నిశ్చయించిరి. ఔస్ తెగకు చెందిన ఒక వినమ్రులైన అనుచరులు ముహమ్మద్ బిన్ సల్మాకు వారీ పనిని అప్పగించిరి. అంతేగాకా ఇందుకు ఏ విధానంను ఎన్నుకున్న సరే ముందుగా ఔస్ తెగకు చెందిన నాయకుడు సఅద్ బిన్ మఅజ్‌ను సంప్రదించి ఆచరించమని కూడ సూచించిరి. అందుకు ముహమ్మద్ బిన్ ముసల్మా ఇట్లు వేడుకొనిరి. ఓ రసూలుల్లాహ్ ! కాఅబ్‌ను తన ఇంట్లో నుండి బయటికి తీసుకవచ్చి రహస్యముగా హత్యచేయుటకు ఏదో ఒక సాకును కూడ చెప్పాలి కదా! అందుకు ఏమి చేయాలి?. అందుకు హుజూర్ (స) మంచిది, ఏదో ఒకటి ఉపాయంను ఆలోచించుమని అనుమతినిచ్చిరి. ఈ క్రమంలోనే ముహమ్మద& బిన్ ముసల్మా సఅద్ బిన్ మఅజ్‌ను సంప్రదించి అబూ నాయిలా మరియు మరో ఇద్దరు ముగ్గురు అనుచరులను తీసుకొని కాఅబ్ ఇంటికి చేరుకొని ఇట్లనిరి. మా నాయకుడు అనగా ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మా నుండి దానధర్మాలు అడుగుచున్నాడు. మా పరిస్థితులు మాత్రం అంతంత మాత్రమే ఉన్నాయి, నీవు మాకు ఏమైనా అప్పు

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516 ఖాదియాన్
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 4. Thursday, 17 JAN 2019 Issue No. 03

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

ఇవ్వగలవా? అని ప్రశ్నించిరి. వీరి మాటలు విని అతడు చాలా ఉప్పొంగిపోయెను. ఆపై మీరు అతనితో విసిగి అతనిని విడిచి పెట్టు రోజులు కూడ దగ్గర్లోనే ఉన్నాయని కూడ వారికి తెలుపుతూ ఆనందమును వ్యక్తపర్చెను. అందుకు ముహమ్మద్ బిన్ ముసల్మా అది సరే ప్రస్తుతం మేము వారి అనుచరణను స్వీకరించాము, కావున ఈ ధర్మము చివరికి ఎలా ఉంటుందో వేచి చూస్తున్నామని సమాధానమిచ్చి నీవు మాకు అప్పు ఇవ్వగలవా? అని మరల ప్రశ్నించెను. అందుకు కాఅబ్ ఎందుకు ఇవ్వను, ఇచ్చెదను కాని ఏదో ఒకటి తాకట్టు పెట్టవలెను కదా? అని అడిగెను. అందుకు వారు మేము దేనిని తాకట్టు పెట్టాలని అడిగగా ఆ దుర్మార్గుడు నీ భార్యలను తాకట్టు పెట్టమని అనెను. వారికి చాలా కోసం వచ్చింది. కాని అణిచివేసుకొని నీ లాంటి వాడి వద్ద మా భార్యలను ఎలా తాకట్టు పెట్టగలమని అనిరి. అందుకు అతడు మీ కుమారులను తాకట్టు పెట్టమని కోరెను. అందుకు ఇది కూడ సాధ్యం కాదు. ఎందుకనగా అరబ్ మొత్తం మమ్మలను తిట్టి శాపిస్తుంది అని సమాధానమిచ్చి, ఒకవేళ నీవు ఒప్పుకున్నచో మేము మా ఆయుధాలను నీ వద్ద తాకట్టు పెట్టదమని అనిరి. అందుకు అతడు ఒప్పుకొనెను. ముహమ్మద్ బిన్ ముసల్మా మరియు అతని అనుచరులు రాత్రివేళ వచ్చెదమని చెప్పి అక్కడి నుండి వెళ్ళిపోయిరి. రాత్రి కాగానే వీరందరు బహిరంగముగా తమ ఆయుధాలను తీసుకొని కాఅబ్ ఇంటికి చేరుకొని అతనిని బయటికి పిలిచిరి. మాట్లాడుతూ కొంత దూరం తీసుకవెళ్ళి, అతన్ని చేతిలోకి తీసుకొని ఆపై దాడి చేసి హతమార్చిరి. హత్య చేసిన సమయంలో కథనములో వచ్చినట్లుగా హ్రజత్ హారిస్‌కు ఖడ్గము తగిలి గాయమైనది. ఆ విధముగా వారికి తమ వారి ఖడ్గపు కోణయే తగిలినది. కాఅబ్‌ను హతమార్చిన తరువాత వారు ఆంc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొని హత్యగావింపబడిన విషయాన్ని తెల్పిరి.

కాబ్ హతమైన వార్త వ్యాపించినప్పుడు యూదులు కోపోద్రిక్తులైరి, నగరమంతా చర్చనీయంగా మారింది. మరుసటి రోజు యూదుల ఒక బృందము ఆంcహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి మా నాయకుడు కాబ్ బిన్ అష్రఫ్ హత్యకు గురైనాడని ఫిర్యాదు చేసిరి. ఆంcహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి మాటను విని నాకు తెలియదని అనలేదు. కాబ్ ఎంతటి నేరాలకు పాల్పడ్డాడో మీకు తెలుసని చెప్పుచు సంక్షిప్తంగా అతని నేరాల పట్టిక అనగా వాగ్దాన భంగము, యుద్ధ ప్రేరేపణ, మోసము, అశ్లీల పద్యములు, హత్యా కుట్రలకు పాల్పడెనని తెలిపి గుర్తు చేసిరి. అప్పుడు వారు విని భయపడిరి. యదార్థమును తెలుసుకొని ఇది నిజమే, అతనికి పడిన శిక్ష సరైనదేనని భావించిరి. మరల ఆంc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో ఇట్లనిరి. ఇప్పుడైనా మీరు మరల శాంతి సామరస్యాలను నెలకొల్పు ఒప్పందమును చేసుకొనుటకు ముందుకు రావాలి. ఫలితముగా యూదులు ముసల్మానులతో మరల శాంతి యుతముగా ఉంటామని, ఎలాంటి అల్లర్లకు, అలజడులకు పాల్పడమని నూతనముగా ఒప్పందము చేసుకొనిరి. ఈ ఒప్పంద పత్రమును హ్రజత్ అలీ (రజి) వ్రాసిరి. తరువాత కాలంలో ఎన్నడు కూడ యూదులు కాఅబ్ బిన్ అష్రఫ్ హత్యను గూర్చి ముసల్మానులపై ఆరోపణలు చేసినట్లు చరిత్రలో ఎక్కడా లభించదు. ఎందుకనగా కాఅబ్ తన కర్మల వలనే తగిన శిక్షను అనుభవించాడని వారు కూడ భావించారు.

హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ గారిట్లు వ్రాసిరి. ఆంcహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అకారణంగా ఒకరిని హత్య చేయించారని పశ్చిమ విశ్లేషకులు విమర్శిస్తారు, ఇది భావ్యము కాదు. ఇది అకారణంగా చేయించిన హత్యకాదు. ఎందుకనగా కాఅబ్ బిన్ అష్రఫ్ ముందుగా ఆంc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో శాంతి సామరస్యములతో ఉంటానని ఒప్పందం చేసుకొనెను. ముసల్మానులకు వ్యతిరేకముగా కుయుక్తులు చేయడం వదులుము, అతడు బయటి వ్యక్తులు ముసల్మానులతో పోరాడుటకు వచ్చినప్పుడు ముసల్మానులకు సహాయం అందించెదనని, ముసల్మానులతో స్నేహ పూర్వకంగా ఉంటానని వాగ్దానం చేసెను. అంతేగాకా మదీనా ఏర్పాటు చేసిన ప్రజాతంత్ర ప్రభుత్వానికి నాయకులు ఆంc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అని కూడ స్వీకరించెను. అన్ని రకాల సమస్యలలో వారి (స) తీర్మాణం ఆచరణీయమైనదని కూడ అంగీకరించెను. మరల మిర్జా బషీర్ అహ్మద్ ఇలా వ్రాసిరి. ఈ ఒప్పందము ప్రకారమే యూదులు తమ సమస్యలను ఆంc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద పరిస్కరించుకొనుటకు వచ్చేవారని చరిత్ర కూడ సాక్షమిస్తుంది. హుజూర్ (స) వారికి న్యాయాన్ని వినిపించేవారు. ఇలాంటి ఒప్పందములు ఉన్నప్పటికి కాఅబ్ బిన్ అష్రఫ్ వాటన్నింటిని లెక్క చేయకుండా కుయుక్తులకు పాల్పడ్డాడు. ముసల్మానులతో నిజానికి చెప్పలాంటే స్థానికి ప్రభుత్వానికి ద్రోహాన్ని తలపెట్టాడు. ఇక్కడ ముసల్మానకు ద్రోహం చేయడం వదిలి వేయండి, అతడు ప్రభుత్వానికి ద్రోహం చేశాడు. ఎందుకనగా ఆంc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ప్రభుత్వానికి అధికారులు. కాఅబ్ మదీనాలో విపత్తుకు శ్రీకారం చుట్టాడు, అంతేగాకా యుద్ధవాతవరణాన్ని సిద్దం చేశాడు, ముసల్మానులకు వ్యతిరేకముగా అరబ్ తెగలను పురిగొల్పెను. ముసల్మాను మహిళలపై అశ్లీల పద్యాలు కట్టి వినిపించసాగెను. ఆ తరువాత ఆంc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం హత్యకు కుట్ర పన్నాడు. ఇవన్ని ముసల్మానుల నలువైపుల నుండి సమస్యలను ఎదుర్కొంటున్న సమయంలో చేశాడు. ఇలాంటి పరిస్థితులలో అతనికి వ్యతిరేకముగా కార్యాచరణ చేయడం తప్పు ఏమికాదు. అందుకే ఈ నిర్ణయం తీసుకోవలసి వచ్చింది. మరల హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) ఇలా వ్రాసిరి. నాగరికులమని భావించబడే నేటి దేశములలో తిరుగుబాటు, వాగ్దాన భంగము, ప్రేరేపణ, హత్యకు కుట్రలు వంటి నేరములకు పాల్పడిన నేరస్తులకు ఉరిశిక్ష విధిస్తారు. కనుక విమర్శకు ఆస్కారమెక్కడున్నది.

అతణ్ణి రహస్యముగా రాత్రి పూట ఎందుకు హత్య చేశారని రెండవ ప్రశ్న చేస్తారు. దీని గురించి అప్పుడు ఎలాంటి అధికారిక ప్రభుత్వము లేకుండెనని గుర్తుంచుకోవలెను. ఒక నాయకుణ్ణి నియమించుకున్నను ప్రతి వ్యక్తి, ప్రతి తెగ స్వతంత్రత, స్వయం అధికారము కలిగివుండెను. ఏదేని పెద్ద సమస్య వచ్చినప్పుడే వారు ఆంc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చేవారు, తీర్మాణించుకొనేవారు. కాని చిన్న చిన్న సమస్యలను ఒకవేళ వారు తమ తమ తెగలలోనే పరిష్కరించ దలచుకున్నచో అందుకు కూడ అనుమతి ఉండేది. అలాంటప్పుడు కాబ్‌నకు వ్యతిరేకంగా వాజ్యము వేసి ఉరిశిక్ష విధించుటకు అక్కడ ఏ న్యాయస్థానముండెను. యూదులు తిరుగుబాటుకు పాల్పడిరి. అలాంటప్పుడు యూదుల నాయకులకే మీవారు తిరుగుబాటు చేశారని పిర్యాదు చేసినచో న్యాయం జరుగునా?. అప్పటికే వారు ముసల్మానులకుద్రోహం చేసిరి. పైగా ప్రతిరోజు ఏదో ఒక సమస్యను తీసుకవచ్చి ముసల్మానులపై వేసేవారు. అందుకే యూదుల వద్దకు వెళ్ళి పిర్యాధు చేయడమనేది సరికాదు. సలీమ్, ఘత్ఫాన్ తెగలు మదీనాపై రహస్య దాడులకు సన్నాహాలు చేసుకొంటిరి. ఈ పరిస్థితులలో ఆత్మ రక్షణ కొరకు అవకాశము రాగానే అతణ్ణి హతమార్చుట కంటే మరో మార్గము ముస్లిములకు లేకుండెను. శాంతిపూర్వక, అమాయక పౌరులు హతమై, దేశ శాంతి ప్రమాదములో పడే బదులు ఒక దుష్టుడు, అశాంతికి మూలమైన వ్యక్తి హతమగుట ఎంతో మేలైన విషయము.

మొత్తానికి ఆ ఒప్పందము ప్రకారం అనగా మదీనాకు ప్రస్థానం చేసిన తరువాత ముసల్మానులు మరియు యూదుల మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం ఆంc హ్రజత్ సల్లల్లాహు అలైహివసల్లం ఒక సాధారణ నగర పౌరుడు గాకా అక్కడి ప్రజాస్వామ్య ప్రభుత్వానికి అధికారి అని స్వీకరించడం జరిగింది. కావున వారు (స) ఆ రాజ్య శాంతి భద్రతలకు, రక్షణకు కావాల్సిన నిర్ణయాన్ని తమరు తీసుకునే హక్కు వారికి (స) పూర్తిగా గలదు. కావున తమ రాజ్యాన్ని అన్ని రకాల అల్లరులు, తగాదాలు, విపత్తుల నుండి కాపాడుటకు కాఅబ్ అనే ఒక పెద్ద విపత్తును అంతమొందించడం ఇక్కడ తప్పుడు చర్యగా భావించబడదు. కావున ఇస్లాంపై 13 వందల సంవత్సరముల తర్వాత విమర్శించుట తగదు. ఎందుకనగా అప్పుడు యూదులు కూడ వారి మాటను విని విమర్శించలేదు. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 467-473, రచయిత హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి).

ఇది అతని పరిస్థితి,దీనిని గూర్చి గతంతో కూడ ప్రస్తావించడం జరిగింది. హ్రజత్ హారిస్ బిన్ ఔస్ బిన్ మఅజ్ (రజి) కూడ ఆ హత్యలో పాల్గొనెను. ఆంc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఇస్లాంపై తీవ్రవాద ఆరోపణలు చేయువారు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా ఇవి సరైన ఆరోపణలు కావు. ఆంc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక అధికారి స్థాయిలో అతనిని శిక్షించవచ్చును, పైగా అతడు శిక్షకు అర్హుడు. ఈ విషయంతోనే నేను ముగిస్తున్నాను.

ఇటువంటి కుట్రల నుండి అల్లాహ్ తఆలా ఇస్లాంను సదా రక్షించుగాక! గత సంఘటణల నుండి ముసల్మానులు గుణపాఠం నేర్చుకొనుటకు బదులు స్వయముగా ఉపద్రవాలను, విపత్తులను సృష్టిస్తున్నారు. ప్రభుత్వాలలో మరియు ముస్లిం దేశాలలో కూడ ఇదే స్థితి గలదు. కావున అల్లాహ్ తాలా ఇలాంటి కుట్రల నుండి ఇస్లాంను రక్షించుగాకా! ఇస్లాం పునరుజ్జీవనము కొరకు ఈ కాలములో వచ్చిన వ్యక్తిని విశ్వసించే అనుగ్రహము వీరికి లభించుగాక! (ఆమీన్).

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz